



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 128 | గురువారం 8 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 128 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 THURSDAY January 2026 PAGES : 8 Rs :2-00








- నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ మొత్తం 2027, జనవరి లోగా పూర్తిచేయాలి
- పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యావరణ, ఆధ్యాత్మిక పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందేలా చర్యలు
- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

# మార్చి, 2027 పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణం పూర్తి చేయాలి

పోలవరం / ఏలూరు, జనవరి, 7 : పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణ పనులన్నీ 2027 మార్చి కి పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంజనీరింగ్ అధికారులకు చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలులో బుధవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధానమైన ఈసిఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని, గ్యాప్ 2 నిర్మాణ పనులను 2027, మార్చి నాటికి పూర్తిచేసేలా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకో వాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశలో 41. 15 మీటర్ల నిర్మాణానికి సంబంధించి 2027, జనవరి నాటికి అర్హులైన నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజి ని అందజేసి, కాలనీల నిర్మాణాన్ని పూర్తిచేసి, కాలనీలోకి నిర్వాసితులను తరలించాలన్నారు. పునరావాస ప్యాకేజి అమలుపై ప్రతీ నెల సమీక్షిస్తానన్నారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ద్వారా అనకాపల్లి, విశాఖపట్నం వరకు సాగు, త్రాగునీరు తో పాటు అన్ని నీటి అవసరాలకు నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ పనులను పారదంూకంగా చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పను లను తాను ఎప్పటికప్పుడు పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్షిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ ను 2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే పూర్తిచేసి, జాతికి అంకితం చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందించాలి**పోలవరం ప్రాజెక్ట్ బహుళార్ధకసాధక ప్రాజెక్ట్ అని, రాష్ట్రానికి సాగు, తాగునీరు అందించడం తోపాటు జల విద్యుత్ కూడా జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ ప్రాంతం అంతా నీటితోను, అటవీ ప్రాంతంతోను అద్భుతంగా ఉంటుందని, పర్యాటకంగా ఎంతగానో అనువైన ప్రదేశమన్నారు. రోడ్డు, రైల్ సౌకర్యాలు ఉన్నాయని, వీటితోపాటు విమానాశ్రయం కూడా దగ్గరలో ఉన్నదన్నారు. కాకినాడ పోర్ట్ కు రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తే కార్గో సేవలు కూడా నిర్వహిం చుకోవచ్చున్నారు. ఇక్కడ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పర్యావరణ, ఆధ్యాత్మిక పరమైన టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ స్పోర్ట్స్, బోటింగ్, వంటివి ఏర్పాటుచేసి, పర్యాటకులు బస చేసేందుకు అనువైన హోటల్స్ నిర్మాణం వంటివి చేపట్టి పర్యాటకాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పిం చాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి , జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖరం, సోము వీర్రాజు, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, డా. కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ప్రశాంతి, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డీఎఫ్ ఓ పి..వి. సందీప్ రెడ్డి, ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి, మెగా సంస్థ ఎండి కృష్ణారెడ్డి, జెసీఈఓ సతీష్ బాబు, జీఎం గంగాధర కుమార్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం




హైదరాబాద్: ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేట ర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 07 :** ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కేంద్రం లో ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమన్వయ సమావేశాన్నిజిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను అధికారులు అందరు సమన్వయం తో పని చేసి ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 26 న జిల్లా కేంద్రం లోని పోలీస్ పెరేడ్ మైదానము నందు ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. జాతీయ పతాకం, ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, మరియు పోలీస్ పెరేడ్ కోసం పోలీసులు,మాజీ సైనికులు, యన్ సి సి, స్కౌట్ పోలీసు బ్యాండ్, విద్యార్థుల పెరేడ్ చక్కగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఎస్పి కి సూచించారు. ఈ కార్యక్రమాన్ని మొత్తానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన సంక్షమ, అభివృద్ధికి సంబంధించి క్లుప్తంగా స్పీచ్ తయ్యారు చేయాలని సి పి ఓ ను, ఐ డ పి ఆర్,ఏ డి ని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి సంక్షమం క్లుప్తంగా సమాచారాన్ని ఈ నెల16 తేదీ సాయంత్రం కల్లా సిపిఓ కు మరియు ఏ డి, ఐ ఎన్ పి ఆర్ కు అందజేయాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.శకటాలు, స్టాల్స్, సిట్టింగ్ ఏర్పాట్ల ప్రోటోకాల్ ఏర్పాట్లును బాపట్ల ఆర్డీఓ,తహశీల్దార్ చూడాలన్నారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉండే విధానగా సాంస్కృతిక కార్యక్రమాల ఎంపిక చేయాలని, మంచి నైపుణ్యం మాట చాతుర్యం కలిగిన యాంకర్ ను ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం నందు సదును చేయడం టెంట్స్ ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. గ్రౌండ్ నందు అంబులెన్స్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షమ అభివృద్ధి పథకాలు తెలియజేసేలా 14 శకటాల ప్రదర్శన, ప్రభుత్వ అభివృద్ధి సంక్షమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్య ప్రముఖులకు, మీడియాకు,విద్యార్థుల కు హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలని డి ఎస్ ఓ ను,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ను ఆదేశించారు. మంచి నాణ్యమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు, జిల్లాలో వివిధ రకాలుగా సేవ చేసిన స్వచ్ఛంద సంస్థలు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వారికి, జిల్లాలో ఇతర కార్యక్రమాలు బాగా చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రశంసా పాత్రల వివరాలను కలెక్టరేట్ లోని ఏ ఓ కి జాబితాను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల ఆర్డీఓ,పి.గ్లోరియా, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావు, డిఈఓ.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ జె డి.వేణు గోపాల్, ఏ డి,ఐ డపిఆర్, పి.వెంకట్రమణ, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యం ఢ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, డ్వామా,ఐ. సి డి ఎస్,హౌసింగ్ పి డి లు,విజయ లక్ష్మ,రాధమాదవి,వెంకటేశ్వర రావు, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,ఆర్ ఢ బి.ఈ ఈ అరుణ, , కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ షఫీ,బాపట్ల,చీరాల తహశీల్దార్లు, షాక్ సలీమా,గోపి కృష్ణ, పోలీసు శాఖ నుండి డి ఎస్ పి, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా?

హైదరాబాద్: రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.? అంటూ తనని టార్గెట్ చేసిన వారిపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలు చేస్తుంటే... వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న వాళ్లకి ప్రాజెక్టులు అర్థం కావని.. కానీ రాజకీయం మాత్రం చేస్తారని మండిపడ్డారు. తెలుగుజాతి అంతా ఒకటేనన్న సీఎం చంద్రబాబు. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలనీ కోరుతున్నానాని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి.పోలవరం ప్రాజెక్టు పర్యటన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలను వెల్లడించారు. సాగునీటి రంగంలో గత ప్రభుత్వాల పనితీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2019 మధ్యకాలంలో తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 65 వేల కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తమ హయాంలో రూ. 12 వేల కోట్లు వెచ్చిస్తే, తర్వాతి ప్రభుత్వం కేవలం రూ. 2 వేల కోట్లతో సరిపెట్టిందని పేర్కొన్నారు.తాను ప్రతిపక్షంలో ఉండగా ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతున్నాయని ప్రశ్నిస్తూ పర్యటనలు చేస్తే అప్పటి ప్రభుత్వం తనను అరెస్ట్ చేసిందని సీఎం గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టు స్టాండ్అలోన్ ప్రాజెక్టు కాదని, ఇది రాష్ట్రానికి నెర్వ్ సెంటర్ లాంటిదని వ్యాఖ్యానించారు. పోలవరం ద్వారా రాష్ట్రం నలుమూలలకు నీటిని అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవచ్చని చెప్పారు. గోదావరి–కృష్ణా డెల్టాల అనుసంధానం అత్యంత కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాయలసీమ రిజర్వాయర్లలో 368 టీఎంసీల నీరు నిల్వ ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో ఒక పంటకే నీళ్లు అందని నెల్లూరు జిల్లాలో ఇప్పుడు రెండు పంటలకు నీరు ఇవ్వగలుగుతున్నామని తెలిపారు.రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని చంద్రబాబు సూచించారు. తెలంగాణలో దేవాదుల, కల్వకుర్తి, మాధవరెడ్డి లిఫ్ట్ ప్రాజెక్టులను తానే ప్రారంభించానని చెప్పారు. కృష్ణా డెల్టా ఆధునీకరణ ద్వారా 20 టీఎంసీల నీటిని పొదుపు చేసి బీమా లిఫ్ట్‌ను పూర్తి చేశామని వివరించారు. ఆర్డీఎస్‌కు నీళ్లు అందని సమయంలో జూరాల నుంచి లింక్ ్నాల్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 40 వేల ఎకరాలకు నీళ్లు అందించామన్నారు. గోదావరి నదిపై తెలంగాణలో అలీసాగర్, గుత్ప ప్రాజెక్టులు చేపట్టామని, హైదరాబాద్ నగరానికి సాగర్ జలాలు అందించిన ఘనత కూడా తమదేనని చంద్రబాబు పేర్కొన్నారు.






# రెవెన్యూ సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించాలి

**రాయల్ జర్నలిజం (పర్చూరు) జనవరి 07**
రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సర్వేయర్లపై పని ఒత్తిడి తగ్గించాలని మండల విఆర్వోల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వీఆర్వోల సంఘం నాయకులు తాహసిల్దారు పి బ్రహ్మయ్యకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పలు రకాల సర్వేల్లో పాల్గొంటున్నారని చెప్పారు. రెవిన్యూ సిబ్బంది వర్క్ టు రూల్ పాటించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులందరూ



ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల లోపు రెవెన్యూ శాఖ పని మాత్రమే నిర్వహిస్తారని చెప్పారు. ఎమ్మార్వో ఆఫీసు కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్ లకు హాజరు కాలేమని ఉద్యోగులుకున్న హక్కుల ప్రకారం సెలవు రోజులు, పండుగ రోజుల్లో ఎటువంటి విధులను నిర్వహించలేమని చెప్పారు. అలాగే కోర్టు కేసులు, పోలీసులు పిలిచే పంచనామాలకు హాజరు కాలేమని ఉదయం 10 గంటల్లోపు సాయంత్రం 5 గంటల తర్వాత నిర్వహించే ఫిజికల్ మీటింగులకు, వీడియో కాన్ఫరెన్స్ లకు, జూమ్ మీటింగులకు హాజరు కాలేమని తెలిపారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు తీర్మానం చేసినట్లు చెప్పారు. తమ సమస్యలను పై అధికారులకు తెలియపరచి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రబీలో సాగు ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలి




**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 07**
రైతులు రబీలో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ చేపించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి పి కుమారి అన్నారు. బుధవారం మండలంలోని పూనూరు, పోలూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారి చేయుట పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం పిచికారి చేయడానికి అవకాశం ఉందన్నారు. పురుగుమందు కూడా మొక్కల మీద సమంగా పడుతుందని తెలిపారు. మొక్కజొన్న లాంటి పైర్లకు కొంత ఎత్తు తరువాత మనుష్యులతో పిచికారి కష్టం అవుతుందని అలాంటి సమయం లో డ్రోన్ ద్వారా పిచికారి బాగా ఉపయోగ పడుతుందన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాలలో వి ఏ ఏ లు ఈ పంట నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులు కూడా ఆన్లైన్ ద్వారా ఈ పంట వివరాలు పరిశీంచుకొనే అవకాశం ఈ రబీ నుండి ఇచ్చారని తెలిపారు. రైతుకు ఈ పంట నమోదుకు ముందు, ఈ పంట నమోదు రోజు, నమోదు తరువాత ధృవీకరిస్తూ రైతులకు మెసేజ్ కూడా వెళ్తుందని చెప్పారు. ఈ పంట లో నమోదైతేనే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి వీలవుతుందన్నారు. కావున రైతులు మీ రైతు సేవాకేంద్ర సిబ్బంది కి మీరు సాగు చేసిన పంటల వివరాలు తెలిపి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాపట్ల పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు రాయపాటి సీతయ్య, వి ఎ ఏ లు విజయ లక్ష్మి, జిలానీ, పూనూరు పిఏసిఎస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, నీటి సంఘాల ప్రెసిడెంట్ ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ సాంబశివరావు , రావిపాటి శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడలి

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు ....కలెక్టర్




**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 7**
గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఐవీఆర్ఎస్ సర్వేలో 50 శాతం కన్నా తక్కువ ఫలితాలు సాధించిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని ఆదేశించారు. చెత్త సేకరణపై ప్రతి నెల ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. క్లాప్ మిత్రులు సెలవుల్లో ఉన్న సందర్భాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి చెత్త సేకరణ నిలిచిపోకుండా చూడాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్యం బాగుంటే ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమవేశంలో డిపివో ప్రభాకర్ పాల్గొన్నారు.

# మెరిట్ కు సుప్రీంకోర్టు మద్దతు

రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 7 : ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో మెరిట్ మార్కుల ఆధారంగా రిజర్వుడ్ అభ్యర్థులను జనరల్ కేటగిరీలో పరిగణించాలన్న సుప్రీంకోర్టు తాజా తీర్పు హర్షణీయమని మాదిగ సంక్షమ పోరాట సమితి (ఎం.ఎస్.పి.ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అన్నారు. బుధవారం ఒంగోలులోని ఎంఎస్‌పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజస్థాన్‌కు సంబంధించిన కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు ద్వారా చిరకాలంగా కొనసాగుతున్న అన్యాయానికి ముగింపు పలికినట్లైందని పేర్కొన్నారు. జనరల్ కేటగిరీ అనేది రిజర్వుడ్ అభ్యర్థులతో సహా అందరికీ వర్తిస్తుందని, ఉద్యోగ పరీక్షల్లో కటాఫ్ మార్కుల కంటే ఎక్కువ మెరిట్ సాధించిన రిజర్వుడ్ అభ్యర్థులను కూడా రిజర్వేషన్ కోటాలోనే పరిగణించడం సరికాదని అన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా ఎంతో కాలంగా రిజర్వుడ్ వర్గాల అభ్యర్థులు పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ తప్పు విధానాల వల్ల దేశవ్యాప్తంగా వేలాది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా సుప్రీంకోర్టు తీర్పుతో ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపట్టేటప్పుడు ఈ తీర్పును తప్పనిసరిగా అమలు చేయాలని, మెరిట్ ఆధారంగా ఎంపికైన రిజర్వుడ్ అభ్యర్థులను జనరల్ కేటగిరీలో ఉద్యోగాల్లో నియమించాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డా. చప్పిడి వెంగళరావు, ఎంఎస్‌పీఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, తేళ్ల జయరాజ్, కావూరి విజయరాజు, బండారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదు

## హక్కుల సాధనకై ఉద్యమం బలోపేతం చేస్తాం : జీవీఎల్ మోహన్ గౌడ్

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 7: సమాజంలో సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ బీసీ వర్గాలకు సముచిత స్థానం, తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని బీసీ సంక్షమ సంఘం బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎల్ మోహన్ గౌడ్ అన్నారు. బీసీల హక్కుల సాధనకై సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం బాపట్ల ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకుల సమక్షంలో జీవీఎల్ మోహన్ గౌడ్ బీసీ సంక్షమ సంఘం బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో బీసీలకు తగిన గుర్తింపు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షమ పథకాల అమలులో బీసీలకు న్యాయం జరగాలంటే సంఘటిత పోరాటం తప్పనిసరని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల బీసీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ, బీసీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, అవసరమైతే ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ, ఇటీవల బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు జీవీఎల్ మోహన్ గౌడ్‌కు బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు. ఆయన నియామకం ద్వారా జిల్లాలో బీసీ ఉద్యమానికి మరింత



బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లాలో సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో అవ్వారు సాంబశివరావును జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య, బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర నాయకులు చేజర్ల సతీష్, శివకుమార్, జిల్లా కార్యదర్శులు మారం రవికుమార్, ఎన్.ఎస్.పి. రాజు, నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, మారం భాను, గోపి, కంకణాల రాంబాబు, ఉల్చి శ్రీనివాసరావుతో పాటు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాకు తలమానికం రామాయపట్నం పోర్టు

## తొలి విడత పనులు 80 శాతం పూర్తి : కలెక్టర్ రాజాబాబు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 7: ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్టు తొలి విడత నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. బుధవారం కలెక్టర్ రామాయపట్నం పోర్టును సందర్శించి, నిర్మాణ పనులు, భూసేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ కూడా పాల్గొన్నారు. పోర్టు నిర్మాణ పురోగతిని అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి బెర్తుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలు ప్రకాశం జిల్లాలో కలిసినట్లు తెలిపారు. దీంతో నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టు కూడా ప్రకాశం జిల్లా పరిధిలోకి వచ్చినట్లు పేర్కొన్నారు. పోర్టు నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పోర్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తైందన్నారు. తొలి విడత పనులను ఈ ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించేందుకు నిర్మాణ సంస్థ నవయుగ కంపెనీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు అందుబాటులోకి వస్తే, దానికి అనుబంధంగా వివిధ పరిశ్రమలు ఏర్పడి ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పోర్టుతో పాటు బీపీసీఎల్ రిఫైనరీ కూడా ఏర్పడనుందని, ఇప్పటికే విశాఖపట్నంలో ఒక బీపీసీఎల్ రిఫైనరీ ఉందన్నారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా ప్రకాశం జిల్లాకు రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్ ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యమైనవిగా మారనున్నాయని కలెక్టర్ తెలిపారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తయ్యేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నిర్వాసితుల కోసం తెట్టులో నిర్మించిన పునరావాస కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ పర్యటనలో కోర్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, నవయుగ కాంట్రాక్టర్ కంపెనీ ప్రతినిధి నారాయణ, మ్యారిటైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, బీపీసీఎల్, ఇండోసోల్ కంపెనీల ప్రతినిధులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజనులకు రగ్గులు పంపిణీ చేసిన వేజండ్ల



**రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 07:**
చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో నిరుపేద గిరిజనులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం పట్టణ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ దిబ్బల మీద ఉంటున్న గిరిజనులకు రోటరీ క్లబ్ బాపట్ల మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్తా, వేజండ్ల శ్రీనివాసరావు సంయుక్త ఆధ్వర్యంలో ఈ రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ రోటరీ ఆధ్వర్యంలో ఏదో ఒక రూపంలో సమాజ సేవ చేస్తూనే ఉన్నఅబశ్రీశ్రీట్లు తెలిపారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ, చాలీచాలని డబ్బులతో జీవనం సాగిస్తున్న పేద గిరిజన కుటుంబాలను, నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమకు అవకాశం ఉన్నంత మేరకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ పేద గిరిజనులు వారి వృత్తి రీత్యా కాళీ ప్లాస్టిక్ డబ్బాలు, చిత్తు కాగితాలు రోజు వెతుకుతూ అవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారని వీరికి ఈ చలికాలంలో కనీసం కప్పుకొనుటకు సరియైన దుప్పటి లేక ఇబ్బంది పడటం చూసి రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు ఇద్దరం కలిసి వీరికి చలికి తట్టుకునే విధంగా రగ్గులను ఇవ్వడం జరిగిందని కానీ వీరు ఈ రగ్గులను తీసుకొని ఉపయోగించుకోవాలని ఇటువంటి వారికి ఇంకా ఏమైనా సహాయం కావాలన్నా మా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ముందు ఉంటుందని ఆయన తెలియపరిచారు. అనంతరం ఉపేంద్ర గుప్త మాట్లాడుతూ ఈ పేద గిరిజన కుటుంబాలకు మా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు తో కలిసి వీరికి ఈ




రగ్గులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం మాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ సభ్యులు సుధీర్ కుమార్, స్థానికులు బండి శ్రీనివాసరావు మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో బాపట్ల జిల్లా విద్యార్థులకు అగ్రస్థానం

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 07 : బాపట్ల జిల్లా నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డిఇఓ శ్రీనివాస్ తో కలసి విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని వీరి కృషి, అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. వృత్తి విద్య ద్వారా భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు సృష్టించుకోవాలని ఆకాంక్షస్తు విద్యార్థులను ప్రశంసించారు.డి ఈ ఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీలు డిసెంబర్ 29, 2025న విజయవాడలోని మురళీ రిసార్ట్స్‌లో ఘనంగా జరిగాయి అని తెలిపారు. 10 వృత్తి విభాగాల్లో నిర్వహించిన ఈ విజయాలు బాపట్ల జిల్లా విద్యారంగానికి కీర్తి తెచ్చాయని డి ఈ ఓ ఈ సందర్భంగా విజేతలైన్న. అక్షయ్న.సాయి చరిస్మ్న.ఈశ్వరమ్మ, సి హెచ్.వైష్ణవి, పి.ఉన్నవెంకటలక్ష్మ విద్యార్థినిలు అభినందించారు.ఈ పోటీల్లో ప్రతి విభాగానికి మొదటి స్థానానికి రూ.25,000, రెండవ స్థానానికి రూ.15,000, మూడవ స్థానానికి రూ.10,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో బాపట్ల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచారు. వారి వివరాలుస్కూల్: జడ్‌పి హైస్కూల్, మేదరమెట్ల హెడ్‌మాస్టర్ టి. అంజనీ దేవి (సంప్రదింపు: 949281 3696)వృత్తి విభాగం: హెల్త్‌కేర్‌వృత్తి శిక్షకురాల్లు. రమ్య




లత (సంప్రదింపు: 81069980 09)సాధించిన స్థానం. మొదటి స్థానం నగదు బహుమతి రూ.25,000. స్కూల్ ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ స్కూల్ (బాలికలు), నక్షత్రనగర్ హెడ్‌మాస్టర్ జి. రాగిణి వృత్తి విభాగం అగ్రికల్చర్ వృత్తి శిక్షకురాలు సుద్దపల్లి సిరి వెన్నెల (సంప్రదింపు: 9553541074)సాధించిన స్థానం. రెండవ స్థానం నగదు బహుమతి రూ.15,000. గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎం. చారులత, వొకేషనల్ కోఆర్డినేటర్ వి. సత్యనారాయణ, సంబంధిత హెడ్‌మాస్టర్లు, వృత్తి శిక్షకులు, మా జిల్లా విద్యార్థులు హెల్త్‌కేర్, అగ్రికల్చర్ విభాగాల్లో రాణించడం సంతోషదాయకం. వీరి విజయం జిల్లా విద్యాశాఖ కృషికి ఫలితం. గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం. చారులత తన అభినందనలు తెలిపారు. బాలికలు వృత్తి నైపుణ్యాల్లో రాణిస్తున్నారు. ఈ విజయం బాలికల సాధికారతకు నిదర్శనం. వొకేషనల్ కోఆర్డినేటర్ వి. సత్యనారాయణ మాట్లాడుతూ వృత్తి శిక్షణ ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో పోటీ పడుతున్నారు. ఈ విజయాలు మరిన్ని ప్రోత్సాహాన్ని ఇస్తాయి.సంబంధిత హెడ్‌మాస్టర్లు, వృత్తి శిక్షకులు కూడా విద్యార్థుల కృషిని, శిక్షణను కొనియాడారు.

# ప్రపంచ పర్యాటక ప్రాంతంగా సూర్యలంక బీచ్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 07**

సూర్యలంక బీచ్ ను ప్రపంచ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి పునాదులు వేసి పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం సూర్యలంక బీచ్ వద్ద అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ ను ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద 97 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న పనులపై ఆయన ఆరా తీశారు. సూర్యలంక బీచ్ వద్ద ఎక్స్పీరియన్స్ కేంద్రాలకు సంబంధించి పనులు ప్రారంభించకపోవడం గల కారణాలను ఆయన ఆరా తీశారు. వాటికి సంబంధించిన డిజైన్ పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారని, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మాణాలకు కేటాయించిన స్థలమును మ్యాపుల ద్వారా ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ఆటంకాలను తొలగించినప్పటికీ పనులు వేగంగా జరగబోవుటకు గల కారణాలను ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగంగా ఒకదాని వెంట ఒకటి జరగాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. హరిత రిసార్ట్లో నిర్మాణంలో ఉన్న పర్యాటక సమాచార కేంద్రం, పరిపాలన భవన పనులను ఆయన పరిశీలించి పనుల పురోగతిపై అరా తీశారు. సూర్యలంక బీచ్ లో చేపట్టిన పనులన్నీ సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, పనుల పురోగతికి సంబంధించి వారం వారం నివేదికను అందజేయాలని ఆయన పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. సూర్యలంక బీచ్ వద్ద విఆర్ఓ, విలేజ్ అసిస్టెంట్ లను కేటాయించి రోజువారి పనుల పురోగతి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. సూర్యలంక బీచ్ వద్ద గల ఫిష్ ఆంధ్ర షాపులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. షాపు తొలగింపుల విషయంలో షాపు యజమానుల సమస్యలను, షాపు నిర్మాణాల వివరాల పై మత్స్యశాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. ఫిషాంధ్ర షాపు నిర్వాహనదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్



ఓడరేవు ప్రాంతంలోని గిరిజన కాలనీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనుల యొక్క జీవనస్థితిగతులను, వారి ఆదాయ వివరాలను గిరిజనుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. గిరిజనులు వారిని ఈ ప్రాంతం నుండి దూరంగా పంపకుండా దగ్గరిలోనే వారికి నివాస ప్రాంతం చూపాలని వారు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. సూర్యలంక బీచ్ లో నిర్వహించినటువంటి పనులన్నీ పూర్తయితే ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరికి జీవనోపాధి కలుగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని, అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్, ఓడరేవు వద్ద ఉన్న 20 గిరిజన కుటుంబాలను ఖాళీ చేయించి వారి నివాసం కొరకు అడవి రెవెన్యూ గ్రామంలో ఆదర్శనగర్ వద్ద జగనన్న లేఅవుట్ లోని సర్వేనెంబర్ 275-5ఎ1లో నిర్దేశించిన ప్రాంతాన్ని మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి సంబంధిత వివరాల పై బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి మరియు తాహాసిల్దారును ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల తహసిల్దార్ సలీమా, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, మండల ఎంపీడీవో, సర్వేయర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తా చాటిన కానిస్టేబుల్



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 07**బాపట్ల పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ, స్విమ్మింగ్ పోటీలలో రాణించి జిల్లా పోలీస్ కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రశంసించారు. శ్రీ రామ్ సీ స్విమ్మింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రం, పోరుబందర్‌లోని అరేబియా సముద్ర తీరంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ణ పోటీల్లో కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో ఎస్పీ బ్రహ్మారెడ్డిని మెడల్‌తో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళ్తే బాపట్ల జిల్లా పీజీఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డి ఇటీవల గుజరాత్ రాష్ట్రం, పోరుబందర్‌లో జనవరి 3, 4 తేదీలలో జరిగిన ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు. జనవరి 4న జరిగిన 5 కిలోమీటర్ల స్విమ్మింగ్ పోటీని 1 గంట 40 నిమిషాలలో పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచారు. జనవరి 3న జరిగిన 1 కిలోమీటర్ స్విమ్మింగ్ పోటీని 22 నిమిషాలలో ముగించి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాగ బ్రహ్మారెడ్డి జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన వివిధ పోటీల్లో పాల్గొని మొత్తం 15 మెడల్స్ సాధించారని గుర్తుచేశారు. నిరంతర కృషి, పట్టుదల ఉంటేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. ముందుముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొని విజయం సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని జయించవచ్చని, శారీరక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు పోలీస్ శాఖ తరపున ప్రోత్సాహం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# కోడి పందేలు, పొట్టేళ్ల పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరం




**రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 07 :**

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోళ్లకు కాలికి కత్తులు కట్టడం గాయాలు చేయడం మూగ జీవులకు హాని కలిగించి ఆనందించడం, మూగజీవాలపై పందేలు కాయడం నేరం అవుతుందన్నారు. కోడి పందేలు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును అన్నారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి పై సెక్షన్ 10 - ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ 1974, సెక్షన్ 34- జంతుహింస నివారణ చట్టం 1960 ల ప్రకారం చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ తో పాటుగా పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం ఞ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మ,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావ్,డి ఎస్ పి. ఆవిష్కరించారు.

# యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్, 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.

## గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే ఉపేక్షించం: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**రాయల్ జర్నలిజం(చీరాల), జనవరి 07**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం వేకువ జాము నుండి ఉదయం 9 గంటల వరకు బాపట్ల జిల్లా, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహించారు.చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్ సర్కిల్, ఇంకొల్లు సర్కిల్ సీఐలు ఎస్. సుబ్బారావు, బి. నాగభూషణం, పి. శేషగిరి, వై.వి. రమణయ్యలు, చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్, ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు పోలీస్ స్టేషన్‌ల ఎస్‌ఐలు, సీసీఎస్ పోలీస్ సిబ్బంది, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 150 మంది పోలీస్




అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేశారు. నాటు సారా తయారీకి భూమిలో గుంతలు తీసి దాచి ఉంచిన సుమారు 100 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి వెలికితీసి ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల డీఎస్పీ సమాజంలో గంజాయి, మాదక ద్రవ్యాలు, నాటు సారా వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వాటి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అలాగే స్థానిక ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్డెన్ అండ్ సెర్చ్‌ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, ప్రధానంగా జిల్లాలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేరస్తులను గుర్తించేందుకు, నేరాల్లో ఉపయోగించిన వాహనాలను, దొంగిలించబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, నాటు సారా తయారీ చేసినా, గంజాయి ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను అనుమానిత వాహనాలుగా పరిగణించి, వాటిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామన్నారు.యువత సరదా కోసం ఒక్కసారి గంజాయి వంటి మత్తు పదార్థాలు ఉపయోగించినా, వాటికి బానిసలుగా మారి ఆ ఊబిలో నుండి బయటకు రావడం కష్టతరమవుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. యువత గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారీ, విక్రయాలు, గంజాయి క్రయవిక్రయాలు, వినియోగం లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు లేదా డయల్ 112 నంబర్‌కు కాల్ చేసి ప్రజలు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు.. మరో కీలక అప్డేట్.. ఆ జిల్లాలో భూసేకరణకు నోటిఫికేషన్

అమరావతి :అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం భూసేకరణ వేగవంతమైంది. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలోని 18 గ్రామాల్లో భూసేకరణకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనూ ఇప్పటికే ప్రక్రియ మొదలైంది. మొత్తం 4,870.89 హెక్టార్ల భూమిని సేకరించనున్నారు. ప్రజలు తమ అభ్యంతరాలను 21 రోజుల్లోగా తెలియజేయవచ్చు. అయితే భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి.. పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణపై ఫోకస్ పెట్టారు.. ఈ మేరకు కేంద్ర రహదారి, రవాణా శాఖ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. అమరావతి ఓఆర్ఆర్ కోసం ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ మొదలైంది. కంచికచర్ల, వీరులపాడు, జి.కొండూరు, మైలవరం మండలాల్లోని మొత్తం 18 గ్రామాల్లో ఈ భూమిని సేకరించనున్నారు. సుమారు 1,416.31 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ భూసేకరణ జరగనుంది. అధికారులు 1,798 సర్వే నంబర్లలో ఉన్న భూమిని సేకరించాలని గుర్తించారు.అంతేకాదు అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించిన ఈ భూసేకరణపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి అవకాశం కల్పించారు. ఎవరైనా అభ్యంతరాలు, సూచనలు లేదా సలహాలు ఇవ్వాలనుకుంటే, నోటిఫికేషన్ విడుదలైన 21 రోజుల్లోపు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు రాతపూర్వకంగా సమర్పించాలి. ఈ గడువు ముగిసిన తర్వాత, నేషనల్ హైవేస్ యాక్ట్ 1956లోని సెక్షన్ 3(2) ప్రకారం తుది ఉత్తర్వులు జారీ చేస్తారు. సేకరించబోయే భూమిని చదరపు మీటర్లలో లెక్కించి, ఆ వివరాలను నోటిఫికేషన్‌లో పొందుపరిచారు.అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి భూమిని సేకరించే గ్రామాల విషయానికి వస్తే.. మైలవరం మండలంలోని మైలవరం, పొందుగులలో భూమిని సేకరిస్తారు. జి.కొండూరు మండలంలోని.. నందిగామ, కోడూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పేట్రంపాడు. కంచికచర్ల మండలంలో కంచికచర్ల, మున్నలూరు, మొగులూరు, పెరిపాడు, కునికినపాడు. వీరులపాడు మండలంలో జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, పొన్నవరం, జగన్నాథపురం, గూడెంమాధవరం గ్రామాలు ఉన్నాయి.

## ఎట్టకేలకు కొత్త బ్రిడ్జి అందుబాటులోకి..

### ట్రాఫిక్ ఫ్రీ జర్నీ, గంట సమయం ఆదా.. మూడు బస్సులు మారక్కర్లేదు



అమరావతి : నాలుగేళ్లుగా మూతపడ్డ చీపురుపల్లి రైల్వే వంతెన ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో పాలకొండ డిపో బస్సుల రాకపోకలు పునరుద్ధరణతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ఆర్టీసీ ఆదాయం పెరగడంతో పాటు, ప్రయాణికులకు సమయం, డబ్బు ఆదా కానున్నాయి. ఉత్తరాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వాసులకు ఊరట లభించింది. 2021లో ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో నుంచి రాకపోకలు నిలిపివేశారు. ఈ బ్రిడ్జి పనుల్ని వేగవంతం చేసి ఇప్పటికి పూర్తి చేశారు.ఎట్టకేలకు విజయనగరం జిల్లాలో కీలకమైన చీపురుపల్లిలో రైల్వే వంతెన అందుబాటులోకి వచ్చింది. నాలుగేళ్ల క్రితం పాత బ్రిడ్జి పాడైపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీనివల్ల పాలకొండ డిపో నుంచి విశాఖపట్నం, విజయనగరం వెళ్లే బస్సులు చాలా వరకు రద్దు చేయాల్సి వచ్చింది. ప్రత్యామ్నాయంగా రాజాం, చిలకపాలెం మీదుగా విశాఖపట్నానికి బస్సులు నడుపుతున్నారు. ఈ బ్రిడ్జిపై రాకపోకలు ఆగిపోవడంతో విజయనగరం వెళ్లే ప్రయాణికులు మూడు బస్సులు మారాల్సిన పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం ఈ బ్రిడ్జి పనుల్ని వేగవంతం చేసింది. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికావడంతో.. ప్రస్తుతం తాత్కాలికంగా రాకపోకలకు అనుమతి ఇచ్చారు. త్వరలోనే వంతెనను అధికారికంగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో గంట నుంచి రెండు గంటలు సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు.పాలకొండ ఆర్టీసీ డిపో విశాఖపట్నం రూట్‌లో బస్సుల సంఖ్య తగ్గడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పాలకొండ ఆర్టీసీ డిపో నుంచి విశాఖపట్నానికి నైట్ హాల్ట్‌లతో కలిపి మొత్తం 49 బస్సులు తిరిగేవి. అప్పట్లో రోజుకు సుమారు రూ.14 లక్షల ఆదాయం వచ్చేది. వేకువజామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేది. బస్సుల సంఖ్యను తగ్గించి, ప్రత్యామ్నాయ మార్గంలో కేవలం 18 బస్సులను మాత్రమే నడుపుతున్నారు. దీనితో ప్రయాణికులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. బస్సుల సంఖ్య తగ్గడంతో ప్రయాణికుల ఆదరణ కూడా తగ్గిపోయింది. ఈ కారణంగా రోజువారీ ఆదాయం రూ.14 లక్షల నుంచి రూ.12 లక్షలకు పడిపోయింది. అంటే, రోజుకు రూ.2 లక్షల మేర ఆదాయాన్ని ఆర్టీసీ కోల్పోతోంది. ఈ పరిస్థితి గత నాలుగేళ్లుగా కొనసాగుతోంది. దీనివల్ల ఆర్టీసీకి కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది.పాలకొండ ప్రాంతం నుంచి చాలా మంది ఉపాధి, ఉద్యోగాల కోసం వేరే చోట్ల నివసిస్తున్నారు. వీరంతా పండుగలకు, ముఖ్యంగా సంక్రాంతికి తమ సొంత ఊళ్లకు వస్తుంటారు. అయితే, చీపురుపల్లి వంతెన నిర్మాణం పూర్తయి, ఇప్పుడు తాత్కాలికంగా వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో ఈసారి ప్రయాణికులకు ఇబ్బందులు తగ్గుతాయి. చీపురుపల్లి వంతెనను అధికారికంగా ప్రారంభించిన వెంటనే విశాఖపట్నం వైపు ఆర్టీసీ బస్సుల సర్వీసులను మామూలుగానే ప్రారంభిస్తామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఈ రూట్‌లో ఆర్టీసీకి మంచి ఆదాయం వస్తుందని, అందుకే ప్రయాణికుల రద్దీని బట్టి అదనపు బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.చీపురుపల్లి రైల్వే బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో.. ఉత్తరాంధ్రలోని నాలుగు జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వాసులకు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ఈ బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలను 2021 డిసెంబర్ నుంచి నిలిపివేశారు. దీనివల్ల ప్రజలు అదనంగా 40 కిలోమీటర్లు తిరగాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు పెరిగిపోతున్నాయి. సమయం కూడా వృథ అవుతోంది. గత ఐదేళ్లుగా ఈ సమస్య కొనసాగుతోంది. ప్రజలు ప్రత్యామ్నాయంగా చిలకపాలెం మీదుగా విజయనగరం, విశాఖపట్నం వెళ్లాల్సి వస్తోంది. కొందరు పాలకొండ, రాజాం, ఉత్తరావల్లి, గరివిడి మీదుగా కూడా ప్రయాణిస్తున్నారు. ఈ అదనపు ప్రయాణం వల్ల ప్రజలు ఆర్థికంగా, సమయం పరంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

## ఈ డ్రైవర్ రియల్ హీరో.. 10మంది ప్రాణాలు కాపాడాడు, మంటల్లో కాలిపోయిన ట్రావెల్స్ బస్సు

అమరావతి :తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు గ్రామన్ బ్రిడ్జిపై ఓ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. సెల్ఫ్ మోటార్ షార్ట్ సర్క్యూట్ తో ఈ ప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తు ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షతంగా బయటపడ్డారు. సుమారు 80 లక్షల నష్టం జరిగినట్లు అంచనా. గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో, అధికారులు ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణికుల భద్రతపై దృష్టి సారించాలని కోరుతున్నారు.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు గ్రామన్ బ్రిడ్జిపై బస్సులో మంటలు చెలరేగాయి. బుధవారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఉన్నట్టుండి మంటలు వచ్చాయి. ఖమ్మం నుంచి విశాఖపట్నం వెళు న్న ఈ బస్సులో సెల్ఫ్ మోటార్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తతతో.. అదృష్టవశాత్తు బస్సులోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షతంగా బయటపడ్డారు. ఈ ఘటనలో సుమారు రూ.80 లక్షల నష్టం జరిగినట్లు అంచనా వేశారు.కొవ్వూరు గ్రామన్ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్నప్పుడు బస్సు సెల్ఫ్ మోటార్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపివేశారు.. ప్రయాణికుల్ని అలర్ట్ చేశారు. ఆ వెంటనే బస్సులో ఉన్న ఆరుగురు ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఎటువంటి ప్రమాదం లేకుండా బయటకు వచ్చేశారు. సమాచారం అందుకున్న స్థానిక అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు చాకచక్యంగా మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రయాణికుల కోసం మరో బస్సును ఏర్పాటు చేసి వారిని గమ్యస్థానాలకు తరలించారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. మంటల కారణంగా బస్సు పూర్తిగా దగ్ధమైంది.ఏపీలో అక్టోబర్ నెలలో కర్నూలు దగ్గర ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి 19మంది ప్రాణాలు కోల్పోయారు.. ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఓ బైక్ కారణంగా బస్సులో మంటలు చెలరేగాయి. ఆ ఘటన తర్వాత వరుసగా బస్సుల్లో మంటలు చెలరేగిన ఘటనలు జరిగాయి.. అయితే ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. ఈ బస్సు ప్రమాదాల తర్వాత ఆర్టీఏ అధికారులు అలర్ట్ అయ్యారు.. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. బస్సుల్లో ప్రయాణికుల భద్రత కోసం తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆరా తీశారు. ఫిట్‌నెస్ లేని బస్సులపై కేసులు నమోదు చేశారు. ఇప్పుడు సంక్రాంతి సీజన్ వచ్చింది.. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి బస్సులు వస్తుంటాయి. కాబట్టి పోలీసులు, రవాణాశాఖ అధికారులు మరోసారి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తే బావుంటుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ట్రావెల్స్ బస్సుల్ని తనిఖీ చేయాలని కోరుతున్నారు.

## చంద్రబాబు క్లోజ్‌గా భుజంపై చేయివేసి మాట్లాడుతున్న ఈ వ్యక్తి ఎవరో తెలుసా.. ఇంట్రెస్టింగ్ స్టోరీ



అమరావతి : అమరావతి సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ శంకర్ రావు, ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆప్యాయంగా మాట్లాడిన ఫోటో వైరల్ అయింది. 1996లో టైపిస్ట్‌గా ఉద్యోగంలో చేరిన శంకర్ రావు, ఎన్నో ఏళ్లుగా చంద్రబాబును కలవాలని కోరుకున్నారు. ఇటీవల సచివాలయ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గంతో కలిసి సీఎంను కలిసినప్పుడు ఆయన కోరిక తీరింది. చంద్రబాబుతో సంభాషణలో శంకర్ రావు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.అమరావతి సచివాలయంలో తనను కలిసిన ఓ వ్యక్తి భుజంపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేయి వేసి అప్యాయంగా మాట్లాడుతున్న ఫొటో ఒకటి వైరల్ అవుతోంది. ఆ వ్యక్తి కూడా చంద్రబాబును చూస్తూ మురిసిపోయారు. సోషల్ మీడియాలో ఈ ఫొటో గురించి అందరూ చర్చించుకుంటున్నారు. ఆయన టీడీపీ కార్యకర్త అనుకుంటే పొరపాటే.. ఆయన చంద్రబాబు అభిమాని.. రాష్ట్ర సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ శంకర్రావు. చాలా కాలంగా చంద్రబాబును దూరంగా చూస్తూ ఉన్నా.. దగ్గరగా కలవలేకపోయారు. ఎప్పటి నుంచో చంద్రబాబును కలవాలని కోరిక ఉండేదట. చివరికి చంద్రబాబును కలవడంతో ఆయన కోరిక తీరింది.అమరావతి సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శంకర్రావు.. శంకర్రావు 1996 మార్చిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టైపిస్ట్‌గా తన ప్రస్థానం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా చంద్రబాబును నేరుగా కలవాలనే ఆయన కోరిక ఉంది. ఇటీవల జరిగిన సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో కొత్త కార్యవర్గం విజయం సాధించింది. ఈ నూతన కార్యవర్గంతో కలిసి శంకర్రావు చంద్రబాబును కలిశారు. ఈ క్రమంలో ఈ ఫోటో ప్రస్తుతం వైరల్ అయ్యింది. అభిమాన ముఖ్యమంత్రి కనిపించడంతో శంక్రరావు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.శంకర్రావు 1996 ప్రాంతంలో ఉద్యోగం లేక నిరాశలో ఉన్నారట.. శంకర్రావుకు ఉద్యోగం దొరకని సమయంలో సచివాలయ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చిందట. అప్పుడు ఆయన సెక్రటేరియట్‌లో టైపిస్టుగా ఉద్యోగం సంపాదించారట. అప్పటి నుంచి ఆయన చంద్రబాబుకు అభిమానిగా మారారట. ముఖ్యమంత్రిగా చంద్రబాబు సచివాలయానికి వచ్చినప్పుడు ఆయనను చూసేవారు కానీ, ఎప్పుడూ నేరుగా కలిసే అవకాశం రాలేదట. తాజాగా తన మనసులో మాటను ఇటీవల ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా గెలిచిన రామకృష్ణకు చెప్పారట.రామకృష్ణ తన కార్యవర్గంతో పాటు శంకర్రావును కూడా తీసుకెళ్లి సీఎం చంద్రబాబుకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ వల్లే నాకు ఉద్యోగం వచ్చింది సార్. త్వరలో నేను పదవీ విరమణ చేయబోతున్నాను. మీరు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నాకు ఇంటి స్థలం వచ్చింది. 2014-19 మధ్య హౌస్ బిల్డింగ్ ఎలవెన్స్ ఇచ్చినప్పుడు నేను ఇల్లు కట్టుకున్నాను' అని ముఖ్యమంత్రితో చెప్పారట. ఇదంతా నవ్వుతూ విన్న సీఎం చంద్రబాబు.. మీరు సంతోషంగా ఉన్నారు కదా అంటూ అప్యాయంగా శంకర్రావును చంద్రబాబు పలకరించారట. చంద్రబాబు శంకర్రావుతో పాటు కుటుంబ యోగక్షేమాలు అడిగి.. రిటైర్మెంట్ తర్వాత ఏ అవసరం వచ్చినా తనను వచ్చి కలవొచ్చని చెప్పారట. శంక్రరావు ఆనందంతో ఉబ్బితబ్బిబువుతున్నారట. దాదాపు 30 ఏళ్ల తర్వాత శంకర్రావు కల నెరవేరింది.

## నివాస భవనాలకు బిల్డింగ్ కోడ్ తప్పనిసరి.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త నివాస భవనాలకు ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ ను తప్పనిసరి చేసింది. 4 వేల చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు ఈ బిల్డింగ్ కోడ్ వర్తిస్తుంది. కాగా, భవన నిర్మాణంలో విద్యుత్ ఆదా, నీటి సంరక్షణ, పర్యావరణ హితమైన మెటీరియల్స్ వాడాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇక ఈ ఈసీబీసీని అనుసరించి నిర్మించిన నివాస భవనాలను ఎకో నివాస్ సంహితగా ప్రభుత్వం గుర్తిస్తుందికొత్తగా నిర్మిస్తున్న నివాస భవనాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వాణిజ్య భవనాలకు అమలు చేసిన ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ ను నివాస భవనాలకూ తప్పనిసరి చేసింది. ఇకపై 4000 చదరపు మీటర్ల ప్లాట్ ఏరియా కన్నా ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే నివాస భవనాలకు ఈసీబీసీ వర్తించనుంది. ఈ బిల్డింగ్ కోడ్ తప్పనిసరిగా అమలు చేస్తామని.. సంబంధిత మున్సిపల్ సంస్థల నుంచి అనుమతులు తీసుకునేటప్పుడు హామీ పత్రం సమర్పించాలి. భవన నిర్మాణం పూర్తయ్యాక బిల్డింగ్ కోడ్ అమలు చేసినట్లుగా విద్యుత్ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. ఈ సర్టిఫికెట్ సమర్పిస్తే అక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందొచ్చు.నివాస, వాణిజ్య భవనాలతో పాటు కొత్తగా నిర్మించే ప్రభుత్వ కార్యాలయాల్లోకి గాలి వెలుతురు వచ్చేలా చేసి.. విద్యుత్ ఆదా చేయాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం. అందుకోసం గ్రీన్ బిల్డింగ్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అందులో భాగంగా ఈసీబీసీని అనుసరించి నిర్మించిన నివాస భవనాలకు ఎకో నివాస్ సంహితగా ప్రభుత్వం గుర్తింపు ఇస్తుంది. అయితే ప్రస్తుతం 4 వేల చదరపు మీటర్ల విస్తీర్ణం, ఆపైన చేపట్టే విల్లాలు, ఇతర భారీ భవంతులకే బిల్డింగ్ కోడ్ వర్తించనుది. ప్రభుత్వ కార్యాలయాల కోసం నిర్మించే భవనాలకూ బిల్డింగ్ కోడ్ అమలు చేస్తారు.కొత్త నిర్మాణాలకు బిల్డింగ్ కోడ్అబశ్రీశ్రీను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా చాలా రాష్ట్రాలు పాటించడం లేదు. ఏపీ కూటమి ప్రభుత్వం చొరవతో.. ఈ బిల్డింగ్ కోడ్ అమలుకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖకు అనుమతులు ఇచ్చింది. ఈ బిల్డింగ్ కోడ్‌ను రాష్ట్రంలో అమలు




చేయడంలో గతంలో ఏపీ టాప్‌లో నిలిచింది.మరోవైపు, వెలుతురు, గాలి పుష్కలంగా వచ్చేలా ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించాలి. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటు కూడా ఆ భవనంలో ఉండాలి. అంతేకాకుండా ఎల్ఈడీ లైట్లు, తక్కువ విద్యుత్‌తో పనిచేసే ఇతర ఎలక్ట్రికల్ పరికరాలనే ఉపయోగించాలి. వర్షపు నీటిని సంరక్షించి.. వాటిని పునర్వినియోగానికి వాడుకునేలా ఏర్పాట్లు ఉండాలి. తక్కువ నీరు వినియోగించేలా ట్యాప్‌లు, ఫ్లష్ వ్యవస్థలు కొత్త భవనాల్లో ఉండాలి.ఇక భవనాల నిర్మాణంలో వినియోగించే మెటీరియల్ విషయంలో కొన్ని నిబంధనలు పాటించాలి. పర్యావరణాన్ని కాపాడటం కోసం ఫ్లైయాష్ ఇటుకలు వినియోగించాలి. అంతేకాకుండా భవనాలకు తక్కువ_మికల్ ఉపయోగించిన పెయింట్ వేయాలి. ఇంట్లో ఉష్ణోగ్రతను నియంత్రించేలా.. హీట్ రిఫ్లెక్టింగ్ రూఫ్, గ్రీన్ రూఫ్, గోడల ఇన్సులేషన్ వంటివి చేయించాలి.

## 20 ఏళ్ల తర్వాత ఆ ఊరికి ఆర్టీసీ బస్సు.. ఇన్నాళ్లు బస్సు ఎందుకు లేదు?, ఇంట్రెస్టింగ్ స్టోరీ




అమరావతి : ఇరవై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కర్నూలు జిల్లా నిట్రవట్టి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు పునఃప్రారంభమయ్యాయి. అధ్వాన రోడ్ల కారణంగా నిలిచిపోయిన బస్సు సేవలు, విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బస్సు రాకతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రయాణించారు. బస్సు రావడంతో వారంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆ ఊరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.. దాదాపు 20 ఏళ్ల తర్వాత గ్రామం మొత్తం పండగ చేసుకుంది. 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామానికి ఆర్టీసీ బస్సు మళ్లీ పరుగులు తీసింది. రోడ్డు అధ్వానంగా మారడంతో 20 ఏళ్ల క్రితం నిలిచిపోయిన బస్సు సేవలు, విద్యార్థులు, గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. మంగళవారం నుంచి ఆర్టీసీ బస్సును పునఃప్రారంభించారు. బస్సు రాకతో పురస్కరించుకుని గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, అందరూ కలిసి బస్సులో ప్రయాణించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. 20 ఏళ్ల తర్వాత తమ గ్రామానికి బస్సు రావడం తమ జీవితంలో ఒక మధురమైన క్షణమని చెబుతున్నారు.హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో రహదారి సరిగా లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. దీనివల్ల గ్రామం నుంచి ఆలూరులోని కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనుల నిమిత్తం ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ (జేసీ) దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆర్టీసీ అధికారులు రహదారి పరిస్థితిని, ప్రయాణికుల సంఖ్యను క్షణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి, బస్సు సేవలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మళ్లీ బస్సు గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు ఎంతో సంతోషించారు. ఆర్టీసీ బస్సు రాకతో తమ ప్రయాణాలు సులభంగా ఉంటాయని చెబుతున్నారు. తమ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వానికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు సమస్య కారణంగా బస్సు రాకపోవడం ఆసక్తికర కారణమని చెప్పాలి.'గతంలో రోడ్డు దెబ్బతినడంతో పాటు, ఆదాయం తగ్గింది. దీంతో అప్పట్లో బస్సు సౌకర్యం నిలిపేశారు. కానీ ఆలూరుకు వెళ్లి చదువుకునే విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది అధికారుల దృష్టికి వెళ్లడంతో అధికారులు స్పందించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించారు. దీంతో 20 ఏళ్ల తర్వాత నిట్రవట్టి గ్రామానికి బస్సు వచ్చింది. మిగిలిన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేలా అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారిస్తాము' అని స్థానిక జెడ్పీటీసీ తెలిపారు.

# నగరంలోని ఆ 50 ఎకరాల్లో ఉర్దూ వర్సిటీ విస్తరణ.. రెండు నెలల్లో మాస్టర్ ప్లాన్ సిద్ధం

హైదరాబాద్: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం విస్తరణకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై స్పందించింది. మణికొండ జాగీర్‌లోని 50 ఎకరాల భూమిలో భవిష్యత్ అవసరాల కోసం అకడమిక్ భవనాలు, హాస్టళ్లు నిర్మించనున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ పనులకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమవుతోందని, నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని.. అందుకు రెండు నెలల సమయం గడువు ఇవ్వాలని సమాధానం ఇచ్చింది.గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) విస్తరణపై ముందడుగు పడింది. వర్సిటీ క్యాంపస్ విస్తరణ, భవిష్యత్ అవసరాలపై యాజమాన్యం దృష్టి సారించింది. వర్సిటీకి కేటాయించిన భూములపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు వర్సిటీ సానుకూలంగా స్పందించింది. వర్సిటీకి కేటాయించిన భూముల్లో... మణికొండ జాగీర్ పరిధిలోని 50 ఎకరాల భూమిని ఎందుకు వెనక్కి తీసుకోకూడదో తెలపాలంటూ... రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కొన్ని రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేశారు.దీనిపై వర్సిటీ తాజాగా స్పందిస్తూ... ఆ స్థలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. పూర్తి స్థాయి నివేదికను సమర్పించేందుకు రెండు నెలల గడువు ఇవ్వాలని వర్సిటీ రిజిస్ట్రార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ షోకాజ్ నోటీసులపై 'మనూ' రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్కే ఇంతియాజ్ అహ్మద్ స్పందిస్తూ... జనవరి 1న లేఖ రాశారు. వర్సిటీ విస్తరణ కోసం కేటాయించిన ఆ 50 ఎకరాల భూమి ఖాళీగా లేదని... దాన్ని భవిష్యత్ విస్తరణ కోసం రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఈ స్థలంలో వర్సిటీకి అవసరమైన కొత్త అకడమిక్ భవనాలు, విద్యార్థుల కోసం హాస్టళ్లు, సిబ్బంది నివాస సముదాయాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు.ఈ స్థలంలో చేపట్టబోయే ప్రాజెక్టులకు సంబంధించి సీపీడబ్ల్యూడీ హైదరాబాద్ విభాగం 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' ను సిద్ధం చేస్తోందని వివరించారు. ఆ నివేదిక రాగానే నిధుల మంజూరు కోసం కేంద్ర విద్యాశాఖ, హెఫా కు ప్రతిపాదనలు పంపుతామని లేఖలో పేర్కొన్నారు. అందుకే రెండు నెలల గడువు ఇవ్వాలని కోరారు.అసలేం జరిగిందంటే.. 1998లో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం కోసం అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం గండిపేట మండలంలోని మణికొండ జాగీర్ గ్రామంలో.. సర్వే నంబర్ 211, 212లో ఉన్న సుమారు 200 ఎకరాలను కేటాయించింది. అయితే, ఇందులో 50 ఎకరాలు ఇంకా ఖాళీగానే ఉంది. దీంతో నిబంధనల ప్రకారం వినియోగంలో లేని ఆ 50 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎందుకు వెనక్కి తీసుకోకూడదో తెలపాలని 2025, డిసెంబర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్.. రెవెన్యూ శాఖ తరఫున వర్సిటీకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.దీనిపై స్పందించిన వర్సిటీ.. తాము ఆ 50 ఎకరాల భూమిని వృథాగా ఉంచలేదని తెలిపింది. రాబోయే రోజుల్లో వర్సిటీ విస్తరణలో భాగంగా అక్కడ భారీ నిర్మాణాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేసింది. వర్సిటీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ విజ్ఞప్తిని పరిశీలించాలని కోరింది.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎకరం దానం..



హైదరాబాద్: తన గూడెం బిడ్డల కోసం ఎకరం భూమిని దానం చేసిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసీ మహిళ ఆత్రం లేతుబాయి ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. ఆమె ఔదార్యం ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ లోపం వల్ల వివాదాస్పదంగా మారింది. అటవీశాఖ అధికారులు ఆ భూమి తమదని నిర్మాణాలు అడ్డుకోవడంతో.. దాతగా సన్మానాలు అందుకున్న మహిళ ఇప్పుడు తన భర్తతో కలిసి కేసులను ఎదుర్కోవాల్సి వస్తోంది.తన గూడెం బిడ్డల కోసం ఉన్న ఎకరం భూమిని త్యాగం చేసిన ఒక ఆదివాసీ మహిళా ఇప్పుడు అదే భూమి వివాదంలో చిక్కుకుని అవమానాలకు గురవుతోంది. అంతరించిపోతున్న తన కొలాం తెగ సంక్షేమం కోసం అత్తెసరు సంపాదనలో ఉన్న ఓ పేదరాలు చూపిన ఔదార్యం.. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ లోపం కారణంగా ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం సాహెజ్ గ్రామానికి చెందిన ఆత్రం లేతుబాయి అనే ఆదివాసీ మహిళకు సొంత ఇల్లు కూడా లేదు. దశాబ్దాలుగా పూరిగుడిసెలోనే కాలం వెళ్లదీస్తోంది. అయితే ప్రభుత్వం తనతో పాటు గూడెంకు చెందిన 16 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. అందులో పది మందికి ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేదని తెలిసి లేతుబాయి మనసు కలిచివేసింది. తనకు ఉన్న సర్వే నంబర్ 18/2/10లోని ఎకరం భూమిని తోటివారి కోసం దానమిచ్చింది. రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ఆ భూమిని కలెక్టర్ సమక్షంలో తహసీల్దార్‌కు అఫిడవిట్ రాసిచ్చింది.లేతుబాయి త్యాగనిరతిని గుర్తించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా నవంబర్ 11న ఆమెను ఘనంగా సన్మానించారు. ఒక నిరుపేద ఆదివాసీ మహిళ ఇతరుల కోసం భూమిని దానమివ్వడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఒక స్వచ్ఛంద సంస్థ ఆమెకు రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని కూడా అందజేసింది. గూడెం ప్రజలంతా ఆమె త్యాగాన్ని కొనియాడారు. అయితే, ఈ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. లేతుబాయి దానమిచ్చిన స్థలంలో ఐదుగురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టగా అటవీశాఖ అధికారులు అడ్డుతగిలారు.ఆ భూమి అటవీశాఖకు చెందినదని అక్కడ నిర్మాణాలు చేయడం చట్టవిరుద్ధమని తేల్చి చెప్పారు. పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను అరెస్టు చేయడమే కాకుండా భూమి దానమిచ్చిన లేతుబాయి భర్త జంగుపై కూడా కేసులు నమోదు చేశారు. ఆ భూమి అటవీశాఖదని.. తహసీల్దార్ చేసిన పొరపాటు వల్ల కలెక్టర్ సన్మానం చేసి ఉండవచ్చునని ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాబ్‌సింగ్ స్పష్టం చేశారు. అటవీ నిబంధనల ప్రకారం అక్కడ ఇళ్లు కట్టకూడదన్నారు.లేతుబాయి దానమిచ్చిన భూమి అటవీశాఖ తవ్విన రక్షణ కందకాల బయటే ఉందని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ అధికారులు కేసులు పెట్టడంపై ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాతగా సన్మానాలు అందుకున్న మహిళ.. ఇప్పుడు అదే దానం చేసినందుకు తన భర్తతో కలిసి కేసులను ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమని అంటున్నారు.

## జూనియర్ డాక్టర్ ఆత్మహత్య కేసులో బిగ్ ట్విస్ట్.. కులం పేరుతో పెళ్లికి నిరాకరణ

హైదరాబాద్: సిద్దిపేట మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్ లావణ్య ఆత్మహత్య కలకలం రేపింది. ప్రేమ వ్యవహారమే ఈ దారుణానికి కారణం అని తెలిసింది. ఆమెతో పాటు చదువుతోన్న ఓ వైద్యుడు ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. అయితే పెళ్లి చేసుకోమని కోరడంతో.. ఆమె ఆమె కులాన్ని సాకుగా చూపి.. వివాహానికి నిరాకరించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లావణ్య గడ్డి మందు ఇంజెక్ట్ చేసుకుని ఆత్మహత్య చేసుకుంది.సిద్దిపేట మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్ పూర్తి చేసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న జూనియర్ డాక్టర్ బి. లావణ్య ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనంగా మారింది. ఈ కేసు దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రేమ వ్యవహారమే లావణ్య మృతికి కారణం అని పోలీసులు గుర్తించారు. లావణ్యతో పాటు అదే హాస్పిటల్‌లో చదువుతోన్న ఓ వైద్యుడు ఆమెను ప్రేమించాడు. కొన్నాళ్ల పాటు వీరి బంధం బాగానే ఉంది, అయితే లావణ్య పెళ్లి చేసుకోమని కోరడంతో... సదరు వైద్యుడు నిరాకరించాడు. ఆమె దళితురాలు కావడంతో... పెళ్లికి నిరాకరించాడని తెలిసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లావణ్య ఆత్మహత్య చేసుకుంది.సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... లావణ్యది గద్వాల జిల్లా, మానోపాడు మండలం, జల్లాపురం గ్రామం. దళిత సామాజిక వర్గానికి చెందిన ఆమె... సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. లావణ్య తల్లిదండ్రులు చాలా పేదవారు. రోజు కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించేవారు. 2020లో నీట్ పరీక్ష రాసిన ఆమె... తొలి ప్రయత్నంలోనే సీటు సాధించి... సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో చేరారు.సికింద్రాబాద్‌కు చెందిన ప్రణయ్ తేజ్ (బీసీ సామాజిక వర్గం) సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జనరల్ మెడిసిన్ చదువుతున్నాడు. ఈక్రమంలో గత సంవత్సరం లావణ్యకు, ప్రణయ్ తేజ్‌కు మధ్య పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లావణ్యతో సన్నిహితంగా మెలిగిన ప్రణయ్ తేజ్... ఆ తర్వాత ఆమె కులాన్ని సాకుగా చూపించి పెళ్లికి నిరాకరించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లావణ్య... జనవరి 3న మెడికల్ కాలేజీ హాస్టల్ రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. గడ్డి మందును ఇంజెక్ట్ చేసుకుంది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను గమనించిన స్నేహితులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుండి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.నిమ్స్‌లో చికిత్స పొందుతూ... జనవరి 4న లావణ్య చనిపోయింది. మృతురాలి అక్క శిరీష ఫిర్యాదు మేరకు ప్రణయ్ తేజ్‌పై సిద్దిపేట పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 108, 69 కింద కేసు నమోదు చేశారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## రైతులకు గుడ్‌న్యూస్.. సబ్సిడీపై ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు.. సగం ధర చెల్లిస్తే..!

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం 'వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని' పునరుద్ధరించేందుకు రెడీ అయింది. సాగు ఖర్చులు, కూలీల కొరతతో సతమతమవుతున్న అన్నదాతలకు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రానున్నాయి. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీతో యంత్రాలు లభించనున్నాయి. ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో నూతన శకం ఆరంభం కానుంది.తెలంగాణ రైతులకు నిజంగా ఇది శుభవార్తే. వ్యవసాయ రంగంలో నూతన శకం ఆరంభం కానుంది. రైతుకు ఆధునిక సాంకేతికతను చేరువ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని' పునరుద్ధరించేందుకు సిద్ధమైంది. సాగు ఖర్చు పెరిగి, కూలీల కొరతతో సతమతమవుతున్న అన్నదాతలకు ఈ పథకం ఊరటనివ్వనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో ఈనెల 9న ఈ పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. రాష్ట్రంలో సుమారు దశాబ్ద కాలంగా నిలిచిపోయిన ఈ పథకాన్ని ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తోంది. గతంలో 40 నుంచి 50 శాతం రాయితీతో పరికరాలు అందేవి. ఆ తర్వాత 'కస్టమ్ హైరింగ్ కేంద్రాల' ద్వారా అద్దె ప్రాతిపదికన యంత్రాలను ఇచ్చే వ్యవస్థ ఉండేది. అయితే పదేళ్లుగా ఈ రాయితీలు అందక రైతులు అప్పులపాలై ఖరీదైన యంత్రాలను కొనుగోలు చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరించాలని



నిర్ణయించడంతో అన్నదాతల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే డీడీలు చెల్లించి నిరీక్షిస్తున్న రైతులకు ఈ దఫాలో ప్రాధాన్యతనిస్తూ పరికరాలను పంపిణీ చేయనున్నారు.ఈ పథకం కింద యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం భారీగా సబ్సిడీని అందిస్తోంది. లబ్ధిదారుల కేటగిరీని బట్టి వాటా ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రైతులు యంత్రం ఖరీదులో 50 శాతం వాటాను భరించాలి. మిగిలిన 50 శాతాన్ని ప్రభుత్వం రాయితీగా నేరుగా కంపెనీ ఖాతాలో జమ చేస్తుంది. ఇతర రైతులు యంత్రం ధరలో 60 శాతం వాటాను భరించాల్సి ఉండగా.. 40 శాతాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరిస్తుంది.రైతులు ఈ పథకం కోసం స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) లేదంటే వ్యవసాయాధికారిని సంప్రదించి దరఖాస్తు ఫారం తీసుకోవాలి. రైతులు తమకు కావలసిన యంత్రం వివరాలతో దరఖాస్తును సమర్పిస్తే.. అధికారులు దానిని ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏఓలతో కూడిన 'మండల స్థాయి కమిటీ' అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా అధికారులకు సిఫార్సు చేస్తుంది. జిల్లా అధికారులు ఆమోద ముద్ర వేయగానే.. యంత్రాలను సరఫరా చేసే కంపెనీల పేరిట రైతులు తమ వాటా సొమ్మును డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు కేవలం ఆర్థికంగానే కాకుండా, సాగు పనుల్లోనూ వేగం పెరుగుతుంది. విత్తనాలు నాటడం నుంచి పంట కోతల వరకు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లు వంటి ఆధునిక పరికరాలను వాడటం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా కూలీల కొరత వేధిస్తున్న ప్రస్తుత తరుణంలో, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు పనులను పూర్తి చేసుకోవడానికి ఈ యంత్రాలు వరంగా మారనున్నాయి. ప్రభుత్వ ఆర్థిక ఊతం వల్ల చిన్న, సన్నకారు రైతులు కూడా ఇప్పుడు ఖరీదైన సాంకేతికతను తమ పొలాల్లో ఉపయోగించుకునే అవకాశం కలుగుతోంది.

## రూ.816 కోట్లతో కృష్ణానదిపై భారీ ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్.. తిరుపతికి తర్వగా వెళ్లిపోవచ్చు

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే కృష్ణా నదిపై సోమశిల వద్ద రూ.816 కోట్లతో కిలోమీటరుకు పైగా పొడవునా ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మించనుంది కేంద్రం. దీనితో నంద్యాల, తిరుపతి ప్రయాణాలకు 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు టెండర్లు ఆహ్వానించడంతో కీలక ముందడుగు పడింది. ఈ వంతెనతో రవాణా సౌకర్యంతో పాటు పర్యాటకం కూడా మెరుగుపడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 36 నెలల్లో దీన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృష్ణా నదిపై తీగల వంతెన నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద కృష్ణానది మీద ఈ ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. సుమారు రూ.816 కోట్ల వ్యయంతో కిలోమీటరుకు పైగా పొడవునా ఈ కేబుల్ వంతెనను నిర్మించాలని భావిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే, నంద్యాల, తిరుపతి వెళ్లే వారు కర్నూలు మీదుగా వెళ్లే అవసరం లేకుండా సుమారు 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ కేబుల్ బ్రిడ్జి వల్ల రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతుంది.ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్రాల మధ్య దూరం తగ్గించడమే కాక... పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గాను చేపట్టబోతున్న ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి కీలక ముందడుగు పడింది. దీని నిర్మాణంలో భాగంగా కేంద్రం తాజాగా టెండర్లను ఆహ్వానించింది. రూ.816.10 కోట్ల అంచనా వ్యయంతో 1,077 మీటర్ల పొడవున ఈ హైబ్రిడ్ వంతెనను ఈపీసీ విధానంలో 36 నెలల్లో (మూడేళ్లలో) పూర్తి చేయనున్నారు.ఈ కేబుల్ బ్రిడ్జిని... కల్వకుర్తి నుంచి ప్రారంభమయ్యే 167కే నంబర్ జాతీయ రహదారి (బీఎ-167ఖ) నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్నారు. ఈ జాతీయ రహదారి తెలంగాణలోని కల్వకుర్తి నుంచి ప్రారంభమై... ఏపీలోని నంద్యాల వరకు నిర్మిస్తున్నారు. మధ్యలో ఇది నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, సోమశిల నుంచి ఏపీలోని ఆత్మకూరుల మీదుగా నిర్మిస్తారు. ఈ హైవే నిర్మాణంతో హైదరాబాద్-బెంగళూరు (ఎన్.హెచ్-44) పై భారం కూడా తగ్గుతుందని భావిస్తున్నారు.ఈ జాతీయ రహదారిని కలిపేలా ఈ కేబుల్ బ్రిడ్జిని నిర్మించబోతున్నారు. 1,077 మీటర్ల పొడవుతో నిర్మించబోయే ఈ కేబుల్ బ్రిడ్జి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.816.10 కోట్లు ఖర్చు



అవుతుందని అంచనా వేసింది. మూడు సంవత్సరాల్లో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం తెలంగాణలోని వేర్వేరు ప్రాంతాల నుంచి తిరుపతికి వెళ్లాలంటే.. కర్నూలు మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. కొల్లాపూర్ మీదుగా కృష్ణా నదిని దాటేలా నిర్మిస్తోన్న ఈ కేబుల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఆ దూరం దాదాపు 90 కిలో మీటర్లు దూరం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

## ఇంజెక్షన్లతో మేకలు, గొర్రెల రక్తం పిండేసే ముఠా.. హైదరాబాద్ అడ్డాగా దందా..!

హైదరాబాద్: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మేకలు, గొర్రెల రక్తాన్ని అక్రమంగా పిండేస్తున్న దందా ఇటీవల వెలుగులోకి వచ్చింది. స్థానిక మటన్ షాపు యజమాని, నకిలీ వెటర్నరీ డాక్టర్ కలిసి మేకలు, గొర్రెల నుంచి రక్తం సేకరిస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసిన పోసులు వారి నుంచి సమాచారం రాబట్టారు. దీంతో ఆ రక్తం కాచిగూడలోని ఓ ల్యాబ్‌లో విక్రయిస్తున్నట్లు తెలిసింది. అనంతరం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, ఈస్ట్ జోన్ పోలీసులు, క్లూస్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించి.. ల్యాబ్?లో సిబ్బందిని ప్రశ్నించారు. మేకలు, గొర్రెల రక్తం నిల్వలు, కొనుగోలు పత్రాలు, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాగారం ప్రాంతంలోని సత్యనారాయణ కాలనీలో అమానుష ఘటన జరిగిన విషయం తెలిసిందే. మేకలు, గొర్రెలను హింసిస్తూ.. వాటి నుంచి రక్తం పిండేస్తున్న దందా వెలుగుచూసింది. స్థానిక మటన్ షాపు యజమాని, ఒక నకిలీ వెటర్నిటీ డాక్టర్‌తో కలిసి మేకలు, గొర్రెల నుంచి అడ్డగోలుగా రక్తాన్ని సేకరిస్తున్నారు. సూదులతో ఆ మూగజీవాల శరీరం నుంచి రక్తాన్ని పీల్చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు.. మెరుపు దాడి చేసి ఏకంగా 180 రక్తం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరిని విచారించగా ఈ అక్రమ దందా డొంక కదిలింది.బతికున్న మూగ జీవాల నుంచి



అమానుషంగా రక్తాన్ని పిండేసి అమ్ముతున్నారు. అయితే ఆ రక్తాన్ని కొనుగోలు చేస్తున్నది కాచిగూడ బద్రుక కాలేజీ సమీపంలోని సీఎన్కే ల్యాబ్స్ నిర్వాహకులేనని పోలీసుల విచారణలో తేలింది. దీంతో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, ఈస్ట్ జోన్ పోలీసులు, క్లూస్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించింది. ల్యాబ్‌లో సిబ్బందిని ప్రశ్నించి.. మేకలు, గొర్రెల రక్తం నిల్వలు, కొనుగోలు పత్రాలు, ఇతర రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం పిండేస్తున్న దందాలో కీలక సూత్రధారిగా భావిస్తున్న సీఎన్కే ల్యాబ్ యజమాని నికేశ్.. రెండు రోజుల ముందే పారిపోయాడు. దీంతో అతడి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నికేశ్ పోలీసులకు పట్టుబడితే.. ఈ అక్రమ దందాలో ఇంకా ఎవరెవరు ఉన్నారనేది బయటపడు తుంది.ఎలాంటి అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుండా మూగ జీవాలని హింసించి తీసిన రక్తాన్ని లేబొరేటరీలకు తరలిస్తున్నారు. ఆ ల్యాబ్‌ల్లో షీప్ బ్లడ్ అగర్ తయారీకి.. ఈ రక్తాన్ని వినియోగిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా ఈ రక్తాన్ని కొన్ని రకాల వ్యాధుల నివారణకు మందులుగా వాడుతున్నామని నమ్మిస్తూ.. ఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.కాగా, దాదాపు ఏడాది కాలంగా ఈ అక్రమ దందా సాగుతోందని ఇటీవల పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితులు ఒక్కో జంతువు నుంచి దాదాపు 1000 మిల్లీ లీటర్ల రక్తం తీస్తున్నారన్నారు. ఒక్కో లీటర్ రూ. 2 వేలకు పైగా ధరకు విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అయితే మటన్ షాపులకు సప్లై చేసే ముందు.. శనివారం అర్ధ రాత్రి, ఆదివారం తెల్లవారుజామున రక్తం తీస్తున్నారని తెలిసింది. కాగా, పోలీసులు స్వాధీనం చేసుకున్న రక్తం ప్యాట్లకు.. హ్యూమన్ బ్లడ్ అని లేబుల్ ఉండటంతో.. దాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# Horror In US: Telugu People Killed In Stabbing, Car Accident



The number of fatalities involving the Telugu community in the United States has reached a pinnacle point as we are hearing new cases almost every day. And now, we have three shocking and sad instances.Two tragic incidents involving Telugu nationals in the United States have sent shockwaves through the Indian community, highlighting growing concerns over safety abroad.In one heartbreaking incident, a Telugu couple lost their lives in a devastating road accident in the US. The mishap occurred in the early hours when a vehicle driven by a drunk motorist allegedly traveling in the wrong direction rammed into their car.The impact was severe, leading to the instant death of both husband and wife. Their two young children, who were also in the vehicle, suffered serious injuries and were rushed to a hospital, where they underwent surgery and remain in critical condition. Members of the local Telugu community have stepped forward to support the affected family during this unimaginable crisis.In another shocking case, a 27 year old Telugu woman was brutally stabbed to death in Maryland. She had been reported missing before police discovered her body with multiple stab wounds inside an apartment. Investigations revealed that her friend and former partner is the prime suspect in the murder. After initially informing the police about her disappearance, the accused reportedly fled the country. US authorities have issued arrest warrants and are coordinating with federal agencies to track him down. The Indian Embassy has also intervened to assist the victim's family.These back to back tragedies have left Telugu families in deep grief and sparked renewed discussions on safety, law enforcement action, and community support for Indians living overseas.

# Trump tariff War Again: Fresh Hikes On The Way?

United States President Donald Trump has been using the tariff system to regulate the ties with India and he is back on the job again now. He has warned about a new round of tariffs that could work against India.US President Donald Trump has issued a fresh warning to India over its continued purchase of Russian oil, stating that the United States could consider increasing tariffs on Indian goods if concerns are not addressed. Speaking to reporters, Trump linked India's energy trade with Russia to broader geopolitical tensions arising from the Ukraine conflict.Trump said that while he shares a good personal rapport with Prime Minister Narendra Modi and considers him a strong leader, the US is unhappy with India's growing oil imports from Russia.He noted that such trade indirectly supports Moscow at a time when Western nations are trying to economically isolate Russia through sanctions. According to Trump, countries benefiting from discounted Russian oil should also take responsibility for helping bring the conflict to an end.India has consistently maintained that its oil purchases are driven by national interest and energy security. Indian officials have argued that Europe continues to buy Russian energy in different forms and that India is only filling the gap left by reduced Western demand. India has also stressed that its stance is independent and based on protecting its economy and consumers.The warning on tariffs is seen as part of Trump's tough trade posture, especially during election season. Any move to raise tariffs could impact Indian exports to the US, adding pressure to an already complex trade and diplomatic relationship between the two countries.

# Fake Narrative Against India: What Did Trump Data Say?



Over the last few years, there has been a standing narrative and template that is being built against the Indian community in the United States. There is this growing narrative about how the Indian community is misusing the United States resources.It has reached a point where many United States natives are also believing that Indians are looting the economy and are grabbing the incentives provided by the government as well. But the latest data reduced by United States president, Trump itself confirms that Indians are not even on the list of countries that are using the assistance programs of the United States administration.All countries like Somalia, Bhutan, Yemen and others are largely dependent on the United States assistance programmes, India is not even on the list. This is a clear contradiction of the fact that a strong narrative has been built against Indians about the United States resources.For the past few years, we've seen a relentless, coordinated attack on one of the most successful immigrant groups in the United States: Indian Americans. The racism, scapegoating, and open hostility toward Indians has been wildly disproportionate to reality and in many cases amplified by foreign-funded influence operations primarily from Qatar-linked networks ( allegedly )that benefit from division inside the U.S.Here's the reality check no one wants to talk about. Indian immigrants are not even on the list of major welfare recipients. They are among the lowest recipients in the country.

# Shocking Stat: Indians Crumbling In Canada!



After United States, it is Canada which has emerged as one of the primary destinations for Indian origin students and this has been the case for the last few years. But it appears that the job market and permanent residency aspect in Canada has also become a menace.It has now reached a point where there are concerns about approximately 1 million Indian temporary residents in Canada who could be potentially losing legal status by mid-2026 due to expiring work and study permits. This statistical report is based on Immigration, Refugees and Citizenship Canada (IRCC) data showing over 1 million permit visas had already expired in 2025 and nearly 1 million more will expire in 2026.With Indians comprising a significant portion due to high numbers from India in sectors like technology, healthcare, and hospitality, this could seriously affect the job seekers there. We could be witnessing over 1 million visa expiries by mid 2026 itself and this will be a massive bolt to the Indian community there.This depreciation comes from Canada's shift in immigration policy starting in 2024, including caps on international students reduced by 35% initially and temporary workers, aimed at addressing housing shortages, and other measures. After United States, even Canada has started to crack down on permanent residency options and has been preferring only high skilled individuals rather than the masses.

# Shocker: US Vice President Vance's House attacked!



It is already known that the United States has started to take several strong measures regarding international immigration, and they recently took it up or notch by arresting the Venezuelan president.In this contrast, something interesting and now as the house belonging to the vice president of the country JD Vance took a bit of vandalism.An incident was reported late Sunday night at the Cincinnati residence of US Vice President JD Vance, triggering a swift response from security agencies.According to officials, the US Secret Service noticed suspicious movement near the property shortly after midnight. Moments later, several windows of the house were found damaged, prompting an immediate call to the Cincinnati Police Department.Police teams reached the spot quickly and secured the area. A suspect was detained at the scene and taken into custody for questioning.Authorities have not yet revealed the identity of the individual or confirmed the exact motive behind the act. Early findings suggest that the suspect did not manage to enter the house, and the damage was limited to the exterior of the property.Importantly, JD Vance and his family were not present at the Cincinnati residence when the incident occurred, as they had reportedly left the city earlier. No injuries were reported, and there was no threat to public safety beyond the property damage.The Secret Service is leading the investigation in coordination with local police and federal prosecutors. Officials have stated that further details will be shared once the investigation progresses. The incident has drawn attention due to Vance's high profile position, with authorities stressing that security measures around elected leaders remain strong and active.

# Apple IPhones @ India: Rs 4 Lakh Crore Already?



It is already known that international mobile manufacturing giant Apple has launched a campaign in India where they are making their famous iPhone models here in India domestically.Apple has achieved a major milestone under India's Make in India program by exporting iPhones worth nearly 50 billion dollars from the country.This roughly converts around ?4 lakh crore and this is a pretty significant achievement completed by Apple.This development reflects India's rapid rise as a key global manufacturing base for high end electronics. Union IT Minister Ashwini Vaishnaw highlighted this achievement, calling it a strong sign of India's transformation into a producer driven economy rather than just a consumer market.A large portion of these exports came in the current financial year itself, with iPhone shipments crossing billions of dollars in just a few months. Apple began expanding its manufacturing presence in India after joining the government's Production Linked Incentive scheme, which aims to boost domestic production and exports.Since then, the company has significantly scaled up operations, contributing to employment generation across the electronics ecosystem.Currently, Apple manufactures iPhones in India through multiple facilities operated by partners like Foxconn and Tata Group. These plants are supported by a growing network of suppliers, including several small and medium enterprises. The expansion has not only strengthened exports but also created lakhs of direct and indirect jobs The government says electronics production in India has grown multiple times over the past decade, with exports rising even faster. Along with smartphones, India is now focusing on components, laptops, servers, and wearable devices, positioning itself as a global electronics manufacturing powerhouse in the years ahead.

# Fight Against Piracy: Tollywood Going All Out?



For a long time, now, Telugu cinema has been struggling due to the film piracy activities. With the arrest of Ravi, who operated one of the biggest syndicate in the piracy system, IBomma, a solution is bound to be found.And now Telugu Cinema has taken another progressive step towards the elimination of film piracy, and they are collaborating with Telangana cyber Police for the same.The Telangana Cyber Security Bureau (TGCSB) has signed a Memoran dum of Understanding (MoU) with the Telugu Film Chamber of Commerce (TFCC) to strengthen coordinated action against digital film piracy.The MoU was signed in the presence of B. Shivadhar Reddy, IPS, Director General of Police, and the representatives of Telugu film chamber.This collaboration focuses on real-time monitoring, swift takedowns, and coordinated legal action against piracy across websites, social media platforms, messaging apps, IPTV streams, and mobile applications.By enabling faster intelligence sharing and operational coordination between law enforcement and the film industry, the MoU aims to curb time-sensitive piracy that causes significant losses within minutes of film releases.Telangana continues to lead the way in protecting creative content and strengthening the digital ecosystem through technology-driven cybercrime enforcement.This is going to be a very important step towards elimination of film piracy to the fullest capacity and it has to be seen what kind of a positive effect this would have on the industry henceforth.

# Want Green Card? Get Ready To Pay $6K Now




The green card facility is one of the sought after accompaniments for the Indian community in the United States. A green card applicant recently shared that their immigration lawyer quoted $6,000 to handle a marriage-based Adjustment of Status filing, and they're unsure whether this price is reasonable.The contract did not clearly list the specific services included, like filing forms I-130 or I-485, and even charged extra for basic phone and email communication.Some immigration experts say $6,000 is too high for what is largely paperwork and form submission. In straightforward cases with no legal complications, applicants can file on their own or shop around for much lower attorney fees. Many relatively simple green card applications cost significantly less in attorney fees plus government filing costs.However, other attorneys argue that the fee could be justified if the case is complex, involves legal issues, or requires careful review to avoid potential denials. For example, if someone has a criminal history or unusual circumstances, having strong legal support can make a big difference in outcomes .Regardless of the cost, it's critical for anyone hiring a lawyer to ask for a clear written breakdown of what services are included — such as interview prep and responses to Requests for Evidence — so you know exactly what you are paying for.

# Hyderabad Student's Death in US Takes Dark Turn



The murder case of a young woman from Hyderabad in the United States has taken a disturbing turn after new details came out from her family. The victim Nikitha Godishala was 27 years old. She was reported missing on New Year's Eve and was later found dead in the US state of Maryland. Police have arrested her former boyfriend Arjun Sharma and charged him with first and second degree murder.Nikitha moved from Hyderabad to the United States in 2021 to continue her studies. After completing her education she stayed back to work. According to investigators the crime happened on December 31 shortly after evening hours.The case became more serious after Nikitha's cousin Saraswati Godishala shared shocking claims. She said Arjun Sharma had borrowed money from her a few days before the incident. On December 27 she sent him four thousand five hundred dollars. He later returned three thousand five hundred dollars. He again asked for one thousand dollars on January 2 but she refused.Saraswati also stated that Nikitha was following up with Arjun to recover the remaining money. She last contacted him about this on December 31. She believes this financial dispute could have triggered the crime.Nikitha's father Anand Godishala supported this claim. He said Arjun often borrowed money from several people including his daughter. He believes Nikitha went to Arjun's flat to ask for her money and may have been killed during the confrontation. Anand also shared that he spoke to his daughter on the phone for the last time on New Year's Eve.The family further alleged that Arjun made unauthorized transactions from Nikitha's bank account worth about three thousand five hundred dollars. They claimed he left the country later citing a hand injury and urgent medical treatment.Nikitha had a strong academic background. She studied pharmacy at Jawaharlal Nehru Technological University and worked at Krishna Institute of Medical Sciences Hospital in Secunderabad. Later she completed her master's degree at University of Maryland Baltimore County. She joined Vheda Health in February 2025 as a data and strategy analyst.The Indian Embassy has confirmed that it is in touch with the family. The investigation is still ongoing and authorities are continuing to gather evidence to ensure justice.

# Google Engineer Explains Why Rs 45 LPA in Bengaluru Feels Richer Than London Pay



A recent discussion on social media has caught the attention of many working professionals in India. The topic is about salary comparison between Bengaluru and London. The discussion was started by Vaibhav Agarwal who works as a software engineer at Google in Bengaluru.Vaibhav explained that looking at salaries only through currency conversion does not show the real picture. He said purchasing power parity is more important. This method compares what people can actually buy with their income in different places.According to him a salary of forty five lakh rupees per year in Bengaluru gives around two point seven lakh rupees per month in hand. With this income a person can live very comfortably. They can afford a good two bedroom flat in a gated community. They can hire domestic help and order food easily using apps. Travel by cabs is also affordable. He said people earning at this level in India are among the top one percent and enjoy many comforts that save time and energy.Vaibhav then compared this with a salary of one hundred eight thousand pounds per year in London. After tax a person may get around six thousand one hundred pounds per month. From this a large part goes to rent. Even a basic one bedroom apartment can cost more than two thousand pounds every month. After paying rent and other bills people often manage cooking and cleaning by themselves. He explained that life in London is comfortable but not luxurious.Vaibhav shared a simple conclusion. He said Bengaluru is better for luxury and comfort. London is better for global exposure with a clean environment and stronger currency. His statement connected with many people online.Some users agreed and said purchasing power parity is often ignored in salary discussions. Others felt that earning a high salary in India is harder than getting a similar role abroad. A few people added that moving overseas is not only about money. They value quality of life, education, safety and personal growth.










# నువ్వొద్దు..నీ వడ పావ్ వద్దు..నన్నిలా ఉండనీరాభై..!!




టీమిండియా మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్‌' రోహిత్ శర్మ ఫిట్‌నెస్ మంత్రా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముంబై వీధులంటేనే గుర్తొచ్చే 'వడాపావ్‌' అంటే రోహిత్‌కు ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. కానీ, రాబోయే న్యూజిలాండ్ సిరీస్ కోసం తనకిష్టమైన ఆ వంటకాన్ని కూడా రోహిత్ పక్కన పెట్టేశాడు.భారత క్రికెట్ చరిత్రలో ఒకప్పుడు రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై ఎన్నో విమర్శలు వచ్చేవి. కానీ, గతేడాది టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి, కేవలం వన్డేలపైనే దృష్టి పెట్టినప్పటి నుండి రోహిత్ శర్మ తన బాడీని పూర్తిగా మార్చేశాడు. తాజాగా కివీస్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో చోటుచేసుకున్న ఒక సంఘటన రోహిత్ ఎంతటి కఠినమైన క్రమశిక్షణతో ఉన్నాడో నిరూపిస్తోంది.ముంబైలో నెట్ ప్రాక్టీస్ ముగించుకుని వస్తున్న రోహిత్‌ను చూడగానే అభిమానులు కేరింతలు కొట్టారు. అందులో ఒక అభిమాని మరాఠీలో "రోహిత్ భయ్యా, వడాపావ్ పాహిజే కా?" (రోహిత్ భయ్యా వడాపావ్ కావాలా?) అని సరదాగా అడిగాడు. సాధారణంగా అయితే ఇలాంటి మాటలకు రోహిత్ నవ్వుతూ సమాధానం చెప్పేవాడు. కానీ, ఈసారి మాత్రం చేత్తో 'వద్దు' అని సైగ చేస్తూ సీరియస్‌గా ముందుకు సాగిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. "హిట్‌మ్యాన్ ఈజ్ బ్యాక్ విత్ న్యూ ఎనర్జీ" అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.రోహిత్ ఈ మార్పు వెనుక టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ కృషి ఎంతో ఉంది.రోహిత్ గత మూడు నెలలుగా తనకిష్టమైన జంక్ ఫుడ్ మొత్తాన్ని మానేసి కఠినమైన డైట్‌ను ఫాలో అవుతున్నాడు.ఆస్ట్రేలియా పర్యటనకు ముందే రోహిత్ దాదాపు 11 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఒక ప్రొఫెషనల్ బాడీ బిల్డర్ తరహాలో రోహిత్ జిమ్‌లో గంటల తరబడి శ్రమిస్తున్నాడని అభిషేక్ నాయర్ ఇటీవల వెల్లడించారు. తాజాగా ముంబై తరపున విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగిన రోహిత్ శర్మ, తన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను వణికించాడు. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 94 బంతుల్లోనే 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) బాది 'హిట్‌మ్యాన్‌' పవర్ ఏంటో చూపించాడు. 2025 ఏడాదిని విరాట్ కోహ్లీ తర్వాత అత్యధిక పరుగులు (650) చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ ముగించాడు.ఇదిలా ఉంటే భారత్ న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. మొదటి వన్డే జనవరి 11వ తేదీ వడోదర వేదికగా జరుగుతుండగా...రెండో వన్డే రాజ్‌కోట్ వేదికగా జనవరి 14న జరుగుతుంది. ఇక చివరి వన్డే ఇండోర్‌లో జనవరి 18న జరుగుతుంది.

# మా కోచ్ మందలించాడు: శ్రీ చరణి

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయినప్పుడు తమ హెడ్ కోచ్ అమోల్ ముజుందార్ సీరియస్ అయ్యారని, తమను మందలించారని టీమిండియా యువ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణి తెలిపింది. ఆయన మందలించడంతోనే తాము మరింత మెరుగైన ప్రదర్శన చేశామని చెప్పింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 సీజన్‌కు రెడీ అవుతున్న శ్రీ చరణి.. మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్ తరఫునే బరిలోకి దిగనుంది.డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలంలో శ్రీ చరణిని ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.30 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. గత సీజన్‌లో ఢిల్లీ తరఫునే డబ్ల్యూపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన శ్రీ చరణి సంచలన ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చింది. మహిళల వన్డే ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చి 14 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ సంచలన ప్రదర్శనతో శ్రీ చరణి సూపర్ స్టార్‌గా నిలిచింది.డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడిన శ్రీచరణి.. ప్రపంచకప్‌లో టీమిండియా పుంజుకోవడానికి గల కారణాన్ని వెల్లడించింది. 'మేం వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడినప్పుడు చాలా గందరగోళానికి గురయ్యాం. ఎందుకంటే సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌లను మేం చేజేతులా చేజార్చుకున్నాం. అప్పుడు మా హెడ్ కోచ్ అమోల్ ముజుందార్ సర్ కాస్త సీరియస్ అయ్యారు.కానీ అది మా మంచికే జరిగిందని నేను భావిస్తున్నా. ఆ క్షణం తర్వాతే అన్నీ సవ్యంగా జరిగాయి. చివరికి మేం ప్రపంచకప్‌ను గెలుచుకున్నాం.ప్రపంచకప్ విజయంతో నా జీవితం ఒక్కసారిగా ఏం మారిపోలేదు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత కొంతకాలం పాటు వేడుకలు, కార్యక్రమాలతో బిజీగా ఉన్నాం, కానీ ఆ తర్వాత అంతా మామూలైపోయింది. నేను ఒత్తిడి గురించి ఏ మాత్రం ఆలోచించను. నాకు తెలిసిన విషయాలపైనే ఫోకస్ పెడుతాను. నా నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రయత్నిస్తాను. ఫలితం గురించి ఆలోచించను. సహచర భారత స్పిన్నర్ వైష్ణవి శర్మ మెరుగైన ప్రదర్శనను నేను పోటీగా భావించను. మేమంతా జట్టు కోసమే ఆడుతాం. ఒక రోజు ఆమె రాణిస్తే.. మరో రోజు నేను రాణించవచ్చు. కానీ అది నాకు ముఖ్యం కాదు. జట్టు గెలవడమే నాకు కీలకం.

# దిల్ రాజు బ్యానర్ నుంచి అతను ఎగ్జిట్..?



కొంతమంది డైరెక్టర్స్ కొన్ని నిర్మాణ సంస్థల దగ్గర ఏళ్లకు ఏళ్లు పనిచేస్తుంటారు. బయట వాళ్లతో సినిమాలు తీయలేక కాదు ఆ కంపెనీతో అలాంటి ఒక బాండింగ్ ఏర్పడుతుంది. అందుకే వాళ్లని ఫలనా బ్యానర్ కి ఆస్థాన దర్శకులు అంటుంటారు. అంతేకాదు ఆ బ్యానర్ లో వచ్చే సినిమాలకు ఈ డైరెక్టర్స్ ఇన్ డైరెక్ట్ సపోర్ట్ కూడా ఉంటుంది. టాలీవుడ్ లో అలాంటి నిర్మాతలు, దర్శకుల కాంబినేషన్స్ చాలానే ఉన్నాయి. అలాంటి వారిలో ఒకరు వంశీ పైడిపల్లి. ఆయన కెరీర్ తొలినాళ్ల నుంచి శ్రీ వెంకటేశ్వర బ్యానర్ ని విడిచిపెట్టలేదు.వంశీ పైడిపల్లి సినిమా అంటే అది ఎస్.వి.సి బ్యానర్ లోనే దిల్ రాజు, శిరీష్ నిర్మాతలే అని ఫిక్స్ అయ్యేలా చేసుకున్నారు. ఐతే త్వరలో దిల్ రాజు బ్యానర్ లో వంశీ పైడిపల్లి బాలీవుడ్ హీరో సినిమా ఉంటుందని అనుకోగా వంశీ బాలీవుడ్ హీరో సినిమా నిజమే కానీ బ్యానర్ మాత్రం ఎస్.వి.సి కాదని తెలుస్తుంది. దిల్ రాజు బ్యానర్ లో వంశీ పైడిపల్లి ఒక బాలీవుడ్ స్టార్ సినిమా అని ఆమధ్య వార్తలు రాగా దానికి ఎస్.వి.సి బ్యానర్ నుంచి ఒక ప్రెస్ నోట్ రిలీజైంది.తమ బ్యానర్ లో వచ్చే సినిమాల గురించి రకరకాల వార్తలు వస్తున్నాయి. వాటిల్లో ఏమాత్రం నిజం లేదు ఏదైనా ప్రాజెక్ట్ ఓకే అయితే మేమే ఎనౌన్స్ చేస్తామని అన్నారు. ఐతే ఇప్పుడు వంశీ పైడిపల్లి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో ఒక సినిమా లాక్ అయ్యిందట. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తారని తెలుస్తుంది. అదే నిజమైతే వంశీ పైడిపల్లి దిల్ రాజు బ్యానర్ నుంచి బయటకు వచ్చినట్టే అని చెప్పొచ్చు.సల్మాన్ తో సినిమా మైత్రి మేకర్స్ కు వంశీ పైడిపల్లి బెస్ట్ ఆప్షన్ అనిపించాడు. వంశీ పైడిపల్లి 3, 4 ఏళ్లకు ఒక సినిమా తీసినా అందులో విషయం ఉంటుంది. అందుకే ఆయన డైరెక్షన్ లో సినిమా అంటే హీరోలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. సల్మాన్ తో వంశీ పైడిపల్లి సినిమా కన్ఫర్మ్ అయినట్టే. ఐతే కెరీర్ లో ఫస్ట్ టైం వంశీ బయట బ్యానర్ కి సినిమా చేస్తున్నాడు. దిల్ రాజు బ్యానర్ లో ఇన్నాళ్లు సినిమాలు చేసిన వంశీ మైత్రి మూవీస్ తో ఈ ప్రాజెక్ట్ చేయడం అందరినీ షాక్ అయ్యేలా చేస్తుంది.మరి దిల్ రాజు బ్యానర్ నుంచి వంశీ పైడిపల్లి పూర్తిగా ఎగ్జిట్ అయ్యాడా లేదా ఈ సినిమా వరకు చేసి మళ్లీ నెక్స్ట్ ఎస్.వి.సి బ్యానర్ లోనే వంశీ సినిమా ఉంటుందా అన్నది చూడాలి. ఏది ఏమైనా సౌత్ డైరెక్టర్ తో బాలీవుడ్ హీరోల సినిమాలు ఇప్పుడు ట్రెండ్ సృష్టిస్తుండగా వంశీ లాంటి డైరెక్టర్ తో సల్మాన్ ఖాన్ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ అనిపిస్తుంది.

# జై హనుమాన్ ని పక్కన పెట్టిన రిషబ్ శెట్టి..?



రిషబ్ శెట్టి ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో బిజీగా ఉన్న స్టార్. కాంతారా రెండు సినిమాలతో ఆయన చేసిన హంగామా తెలిసిందే. యాక్టింగ్, డైరెక్షన్ రెండు చేస్తూ ఈ రేంజ్ ఇంపాక్ట్ చూపించడం అనేది ఒక గొప్ప విషయం. అందులో తన సత్తా చాటాడు రిషబ్ శెట్టి. కాంతారా తో నేషనల్ వైడ్ గా క్రేజ్ తెచ్చుకున్న రిషబ్ శెట్టితో తెలుగు మేకర్స్ భారీ సినిమాలు చేస్తున్నారు. ఆల్రెడీ హనుమాన్ సీక్వెల్ గా జై హనుమాన్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాతో పాటు సితార బ్యానర్ లో ఒక సినిమా సైన్ చేశారు.ఐతే మరోపక్క ఛత్రపతి శివాజీ కథతో రిషబ్ శెట్టి ఒక భారీ సినిమా ప్లానింగ్ లో ఉంది. అందులో వివేక్ ఒబెరాయ్ కూడా నటిస్తున్నారు. కాంతారా చాప్టర్ 1 తర్వాత అసలైతే రిషబ్ శెట్టి జై హనుమాన్ చేయాలి. కానీ ప్రశాంత్ వర్మ ఇంకా లేట్ చేసేలా ఉన్నాడని శివజీ సినిమాను ముందు చేసే ప్లానింగ్ లో ఉన్నారట రిషబ్ శెట్టి. అలా ఐతే జై హనుమాన్ మరింత వెనక్కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది.హనుమాన్ సినిమా చివర్లో జై హనుమాన్ అనౌన్స్ చేసి 2025 రిలీజ్ అని చెప్పారు మేకర్స్. కానీ హనుమాన్ సినిమా నిర్మాతలతోనే ప్రశాంత్ వర్మ ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవలు జరగడం.. ఇంకా సీక్వెల్ ప్రాజెక్ట్ చేతులు మారడం లాంటివి జై హనుమాన్ ని మరింత లేట్ చేస్తున్నాయి. టాలెంట్ ఉన్నా కూడా ప్రశాంత్ వర్మ వరుస సినిమాల కమిట్మెంట్ వల్ల అతన్ని ఇబ్బందుల్లో పడేశాయి.జై హనుమాన్ అసలైతే జనవరి కల్లా సెట్స్ మీదకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కానీ ఇంకా దానికి సంబంధించిన అప్డేట్ ఐతే ఏది రాలేదు. ఒకవేళ సినిమా మరింత లేట్ అయ్యేలా ఉందంటే రిషబ్ తన డేట్స్ అన్నీ శివాజీ కథకు ఇచ్చేలా ఉన్నాడు. అదే జరిగితే జై హనుమాన్ మరింత లేట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మొత్తానికి జై హనుమాన్ విషయంలో ఫ్యాన్స్ అంత ఆసక్తిగా ఉన్నారో అంత వెనక్కి వెళ్తుంది.రిషబ్ శెట్టి మాత్రం తెలుగులో రెండు భారీ ప్రాజెక్ట్ లతో పాటు మరో రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలతో నేషనల్ లెవెల్ లో రిషబ్ శెట్టి స్టామినా ప్రూవ్ చేయనున్నారు. ప్రశాంత్ వర్మ తన సినిమాల విషయంలో ఒక క్లారిటీ రాలేకపోతే కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా ఉంది. జై హనుమాన్ ని ఎంత త్వరగా మొదలు పెడితే అంత బాగుంటుంది. ఒకవేళ ఆ ప్రాజెక్ట్ ఇంకా లేట్ అయితే మాత్రం ప్రశాంత్ వర్మ రిస్క్ లో పడినట్టే అవుతుంది. జై హనుమాన్ తో పాటు ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో మరికొన్ని సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఆల్రెడీ మహాకాళి సినిమాకు ప్రశాంత్ వర్మ కథ అందిస్తున్నాడన్న విషయం తెలిసిందే. ఐతే మిగతా సినిమాల విషయంలోనే ఒక క్లారిటీ రావాల్సి ఉంది.

# ప్రమోషన్స్ లేకుండా గట్టెక్కేస్తాయా..?

సంక్రాంతి వచ్చేస్తుంది.. ఈ సంక్రాంతికి తెలుగులో ఒకేసారి ఐదు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. సంక్రాంతి పండుగ వారం రోజుల హాలీడేస్ ని టార్గెట్ చేస్తూ ఈ ఐదు సినిమాలు వస్తున్నాయి. ఐతే ఈ సినిమాల రేంజ్ బాగానే ఉన్నా ప్రమోషన్స్ విషయంలో మాత్రం కాస్త వెనకడుగు కనిపిస్తుంది. పొంగల్ రేసులో ప్రభాస్ రాజా సాబ్, చిరంజీవి మన శంకర వరప్రసాద్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు, శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమాలు వస్తున్నాయి.అసలే ఫెస్టివల్ టైం అందులోనూ పోటీగా చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి టైంలో ఒక సినిమాను మించి మరో సినిమా ప్రమోట్ చేయాలి. కానీ సంక్రాంతి సినిమాల ప్రమోషన్స్ మాత్రం ఆశించిన స్థాయిలో లేవని చెప్పొచ్చు. అందరిలో నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక



రాజు సినిమా ప్రమోషన్స్ బాగా చేస్తున్నాడు నవీన్. సినిమా అంతా తన భుజాన వేసుకుని తీసుకొస్తున్నాడు.ఇక రవితేజ, శర్వానంద్ ఐతే ఇప్పటివరకు తమ సినిమా గురించి బయట ఒక్క ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. రాజా సాబ్ ఆల్రెడీ ప్రీ రిలీజ్ ఈవెంట్ చేసి ఎంచక్కా ప్రభాస్ ఫారిన్ వెళ్లాడు. మన శంకర వర ప్రసాద్ కోసం చిరంజీవి రంగంలో దిగాల్సి ఉంది. ఐతే సినిమా రిలీజ్ ముందు ఎంత బాగా ప్రమోట్ చేస్తే ఆడియన్స్ అంత ఎక్కువ ఎంగేజ్ ఉంటుంది. అలా కాకుండా వస్తే కచ్చితంగా రిజల్ట్ వేరేలా ఉంటుంది.ఐతే తమ కంటెంట్ మీద నమ్మకంతో ప్రమోషన్స్ సోసోగా ఉన్నా ఆడియన్స్ య్యాప్ట్ చేస్తారన్న నమ్మకం నిజమే కానీ పోటీగా ఐదు సినిమాలు రేసులో ఉన్నప్పుడు కచ్చితంగా సినిమా గురించి ఆడియన్స్ కి తెలిసేలా చేయాలి. సంక్రాంతికి తెలుగు ఆడియన్స్ ఎక్కువగా ఎంటర్టైన్మెంట్ సినిమాలను ఆదరిస్తారు. రాజా సాబ్ థ్రిల్లర్ తో వస్తున్నా అది కూడా అందరినీ నవ్విస్తుందట. సో ఈసారి సంక్రాంతికి ఆడియన్స్ ని ఎవరు ఎక్కువ ఎంటర్టైన్ చేస్తారో వాళ్లదే విజయం వరిస్తుంది అన్నమాట.ఐతే రాజా సాబ్ ఆల్రెడీ రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆ సినిమాకు ప్రభాస్ ఇంటర్వ్యూస్ ఆశించిన ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. ఐతే ఎం.ఎస్.జి కోసం చిరంజీవి మాత్రం ప్రింట్, ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ఇలా అన్నిటికీ ఇంటర్వ్యూస్ ఇచ్చే ప్లానింగ్ ఉందట. రవితేజ, శర్వానంద్ అయితే ఇంకా ప్రమోషన్స్ మొదలు పెట్టలేదు. నవీన్ ఆల్రెడీ సోలో ప్రమోషన్స్ తో అనగనగా ఒక రాజు సినిమాకు బూస్టింగ్ ఇస్తున్నాడు. సంక్రాంతి సినిమాల ప్రమోషన్స్ డల్ గానే ఉన్నా ఆ సినిమాల బాక్సాఫీస్ జోష్ ఎలా ఉంటుందో చూడాలి. ఐతే పొంగల్ ఫైట్ లో వస్తున్న ప్రతి సినిమా తమ సినిమా మీద సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఐదు సినిమాల రిలీజ్ లో మాక్సిమం సినిమాలు సక్సెస్ అయితే ఇండస్ట్రీకి ఎంతో మేలు జరుగుతుందని చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM